## శ్రీశైలం రిజర్వయర్ 2క్రస్ట్‌గేట్ల నుండి.. నీటి విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు, జులై23, ప్రబాతవార్త**

శ్రీశైలం రిజర్వయర్ నుండి రెండు రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది. ఇటీవలి కాలంలో కురిసిన వర్షాల కారణంగా డ్యాంకు ఇన్‌ఫ్లో పెరగడంతో ఎట్టకేలకు జలశయం ఇంజనీర్లు రెండవమారు నీటిని విడుదల చేసే ప్రక్రియను ప్రారంబించారు.కాగా ఒకొక్క క్రస్ట్‌గేటును 10అడుగుల ఎత్తుమేరకు తెరిచి రెండు గేట్ల స్పిల్‌వే గుండా 55,140క్యూసెక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే బుదువారం మధ్యాహ్నం 3గంటల సమయానికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం 883.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ధ్యం 208.7210 టియంసిలుగా ఉంది.ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 39,746 క్యూసేక్యుల నీరు,సుంకేసుల నుండి 36,975 క్యూసేక్యుల నీరు మొత్తం 76,721 క్యూసేక్యుల నీరు ఇన్‌ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.కాగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 31,512 క్యూసేక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా ఎడమగట్టు విధ్యుత్ కే ంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసేక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.రెండు జలవిధ్యుత్ కే ంద్రాల్లో ఉత్పత్తి కొనసాగిస్తున్నారు.



కర్నూలు | నంద్యాల
వార్త
24 జూలై 2025 గురువారం పేజీలు 4

## సిద్దాపురం, విఆర్ఎస్పీ డ్యామ్‌కు జలకళా..!

### హర్శం వ్యక్తం చేస్తున్న రైతన్నలు



**ఆత్మకూరు, జూలై23, ప్రభాతవార్త:**

గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేని వర్షాలతో రోడ్లు, వాగులు, వంకలు ఏకమై ఉప్పొంగి పోర్లి పారుతున్న వర్షపు జలాలతో మండల పరిధిలోని సిద్దాపురం చెరువుకు రాళ్ళవాగు నుంచి గత రాత్రి కురిసిన భారీ వర్షానికి ఉప్పొంగి ప్రవహించే విదంగా వాగు రావడంతో సిద్దాపురం చెరువుకు నీటితో కలకలాడుతుంది. ఈ నేపధ్యంలోనే ఆత్మకూరు మండల పరిధిలోని రబిసాగుకు 23వేల ఎకరాలకు పైగా సిద్దాపురం చెరువు నుంచి సాగునీరు రైతులకు పుష్కలంగా అందను న్నాయి. నల్లమల అటవీ ప్రాంతంలోని వరదరాజస్వామి ప్రాజెక్టుకు భారీ వర్షపునీరు పోటెత్తడంతో డ్యామ్‌లో నిండుకుండలాగ జలకలాడుతుంది. ఈ వర్షానికి పంట పొలాలకు నీరు అందడంతో ఆ ప్రాంత రైతులు గంగమ్మకు హరతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రబిసాగులో రైతన్నలకు వర్షాలు లేకపోయిన చెరువుల ద్వారా రబిసాగు పంటను అధిక దిగుబడితో సాగునీరు అందించే విదంగా లాబాలు వస్తాయని రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు హర్శం వ్యక్తం చేస్తున్నారు. నేడోరేపో విరఎస్పీ డ్యామ్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసే విదంగా ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకుంటున్నట్లు విశ్వసనీయమైన సమాచారం.



# సంక్షేమ హాస్టళ్లలో.. విద్యార్థుల ఇక్కట్లు..!

అవి పేరుకే సంక్షేమ హాస్టళ్ళు.. సంక్షేమం లోపించి సమస్యల నిలయాలుగా వర్ధిల్లుతున్నాయి. స్వయాన ముఖ్య మంత్రి తనయుడు నారా లోకేష్ ఆధ్వర్యంలోని విద్యా శాఖ అనుబంధ హాస్టళ్ళు అసౌకర్యాలతో వర్ధిల్లుతున్నాయి. సమస్యల సుడిగుండంలోనున్న హాస్టళ్ళ నిర్వహణపై రాష్ట్ర హైకోర్టు సీరియస్ కావటం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతుంది. పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణ లోప భూయిష్టంగ ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది, సీరియస్ అయ్యింది. వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించింది. మీ పిల్లలనైతే ఇలాగే నేలపై పడుకోబెడతారా? అని ప్రశ్నించింది. కనీసం పరుపు , దుప్పట్లు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందా..!? బడ్జెట్ కేటాయింపులు ఏమవుతున్నాయి..? కాంట్రాక్టర్ల లబ్ధి కోసమా ? వంటి ప్రశ్నలు సంధించింది. ప్రతి జిల్లాలో సీనియర్ అధికారి ఆధ్వర్యంలో హాస్టళ్ళను పరిశీలించి పరిస్థితులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించింది. పరిస్థితుల్లో మార్పు రాకపోతే రాష్ట్ర స్థాయి ప్రధాన అధికారులను బాధ్యులను చేస్తామని హైకోర్టు హెచ్చరించింది.

- సౌకర్యాల పై.. హైకోర్టు సీరియస్
- ఇప్పటికైనా హాస్టళ్లు బాగుపడేనా..?









**కర్నూలు జూలై 23 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లాలో మొత్తం 198 వసతి గృహాయి ఉన్నాయి. ఇందులో 102 సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ళు, 83 బి.సి హాస్టళ్ళు 13 గిరిజన హాస్టళ్ళు ఉన్నాయి. ఈ హాస్టళ్ళలో జిల్లా వ్యాప్తతంగా 20వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. దాదాపు 60శాతం అద్దె భవనాల్లో సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా అద్దెల రూపంలో కోట్లాది రూపా యలు చెల్లిస్తున్నారు. ఈ చెల్లింపులతో ప్రతి ఏటా ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించవచ్చు . సకల సౌకర్యాలతో భవన నిర్మాణాలు చేపట్టు వచ్చు. భవన యజమానులకు ఆర్థికంగా ప్రభుత్వమే లాభం చేకూర్చుతుంది. అద్దె భవనాల్లో అరకొర సౌకర్యాలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సరైన మరుగుదొడ్లు, టాయ్ లెట్లు లేవు. వాటి శుభ్రత లోపించింది. మురికి కూపాలుగా వరి ల్లుతూ కంపు కొడుతున్నాయి. రకరకాల వ్యాదుల విజృంబణకు నిలయాలు ఆవుతున్నాయి. దోమల ఉత్పత్తికి ప్యాక్టరీలు అవుతున్నాయి. సరైన గాలి వెలుతురు లేక విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతు న్నారు. దోమల కాటుకు విద్యార్థులు బలవుతున్నారు. తగినన్ని ఫ్యాన్లు లేక విద్యార్థులు ఉక్కపోతతో అలమటిస్తు న్నారు. రాత్రి వేళల్లో హాయిగా నిద్రపోయె పరిస్థితులు లేవు. నిద్రలేమితో విద్యార్థిని, విద్యార్థులు అనారోగ్యానికి లోనవుతున్నారు. వసతి గృహాల్లో ప్రశాంత వాతావరణంలో చదువుకునే పరిస్థితులు లేవు. విద్యార్థులకు బలవర్ధ కమైన ఆహారం అందించేస్థితి లేదు. ఎందుకంటె ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం ఇస్తున్న మొత్తం చాలట్లేదు. ప్రస్తుతం 3 నుంచి 7 వరకు చదివి విద్యార్థులకు 750 రూపారులు ఇస్తుంది. అంటే ఒక్కో విద్యార్థి పై రోజుకు కేవలం 25 రూపా యలు. వ్యయం చేస్తుంది. 8 నుండి 10 వరకు చదివే విద్యార్థులకు రూ . 850 వెచ్చిస్తుంది. అంటే రోజుకు 28.3 రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తుంది. అలాగే కాస్మోటిక్ చార్జీల పేరిట రూ.62 మాత్రమే ఇస్తుంది. సబ్బులు, నూనె, బ్రష్లులు, పేస్ట్ లు తదితర అవసరాల కోసం ఈ మొత్తం చాలని పరిస్థితి. ఇక విద్యార్థులకు నెలకు ఇస్తున్న 750 రూ. , 850 రూపాయలు ఎటూ సరిపోవటం లేదు. కాంట్రాక్టర్లు ఈ మొత్తం చాలని పరిస్థితులలో చేతులెత్తిస్తున్నారు.

• వివరాలు 2లో

## స్పిల్వే గేట్ల ద్వారా గాలేరునదికి నీటి విడుదల



**వెలుగోడు, జూలై22, ప్రభాతవార్త :**

వెలుగోడు తెలుగుగంగ జలాశయ అంతర్భాగమైన స్పిల్వే మూడు గేట్లు బుధవారం ఎత్తి 6000 క్యూసెక్కుల నీటి గాలేరు నదికి విడుదల చేసినట్లు తెలుగుగంగ ఏఈ శివ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్పిల్వే మూడు గేట్లు ఎత్తి ఉదయం 1500 క్యూసెక్కుల నీటి విడుదల చేసి మధ్యాహ్నంనుంచి 6000 క్యూసెక్కుల నీటి పెంచడం జరిగిందన్నారు. జలా శయ ంలోకి బానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి 8000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందన్నారు. జలాశయాని నుంచి చెన్నై ప్రధాన కాల్వ నుంచి 4000 క్యూసెక్కుల నీటి, స్పిల్వే ద్వారా 6000 క్యూసెక్కుల,వన్ఎల్ తూము నుంచి 30 క్యూసెక్కుల, వన్నార్ తూమునుంచి 60 క్యూసె క్కుల, వెలుగోడు, ఆత్మకూరు, నంద్యాలకు త్రాగునీటి కోసం 20 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జలాశయంలో 263.79 అడుగుల వద్ద 16.32 టీఎంసీ నీరు నిల్వ ఉందన్నారు. గాలేరు నది పరివాహక ప్రాం తాలలోని ప్రజలకు ముందుస్తు సూచనగా తహసీల్దారు ద్వారా ప్రతి గ్రామంలో టాంటాం వేయడం జరిగిందన్నారు.

## కొండలు,గుట్టలను.. కొల్లగొడుతున్నారు ..!

- పంటల భూముల సైతం .. వదలని తెలుగు తమ్ముళ్లు
- సరిహద్దు సమస్యను సృష్టిస్తూ .. యథేఛ్ఛగా మట్టి తరలింపు
- ఆచరణకు నోచుకోని చట్టాలు
- ప్రక్షేక పాత్ర పోషిస్తున్న రెవెన్యూ.. పోలీసులు
- మైనింగ్ అధికారులకు ముడుపులతో పాటు విందులు..!!
- నాడు.. వైసీపీ.. నేడు టీడీపీ
- తమ పరిధి కాదని విఆర్వో వివరణ



**కోడుమూరు, జులై 23, ప్రభాతవార్త ః**

నాడు వైసీపీ ప్రభుత్వంలో అధికా రాన్ని అడ్డం పెట్టుకొని ఆ పార్టీ నాయకులు అక్రమంగా ఇసుక, మైనింగ్ వ్యాపారాలతో కొండలను, గుట్టలను కొల్లగొట్టారని ఆ నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ నేతలు ఎకరవుపెట్టిన విషయం తెలిసిందే. ఇలాంటి వాటిపై నిత్యం ప్రజల ముంగిట ఎండగట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులు నేడు ఆ పార్టీకి అధికారం రాగానే అదే బాట పట్టుతూ తామేమీ తక్కువ కాదనే నిరూపించుకుంటూన్నారన్న విమ ర్శలు సర్వత్రా వినవస్తున్నాయి. ఇలాంటి అక్రమ మైనింగ్ వ్యాపారాలను పురమాయిస్తున్న టీడీపీ నాయకల ఆగడాలుపై ప్రజలంతా పెదవిరుస్తున్నారు. అప్పుడు .. వాళ్లు .. ఇప్పుడు వీళ్లు అన్నట్లుగా అక్రమ మైనింగ్ వ్యాపారాలను సాగిస్తున్నారని ప్రజలు ఈర్ష్యడించుకునే పరిస్థి తులు నెలకొంటున్నాయి. ఇలా ఏ పార్టీ అధికారమోస్తే ఆ పార్టీ నాయకులు అక్రమ మైనింగ్ దందాలను కొనసాగిస్తున్నడంతో కొండలు,గుట్టలను కొల్లగొట్టడం సర్వసాధరణమైందనేది స్పష్టం అవుతోంది. దీంతో అక్రమ మైనింగ్ వ్యాపారాలను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన చట్టాలు ఆచరణకు నోచుకోవడం లేదనే తెలుస్తోంది. చట్టాలను కాపాడే పాలనా యంత్రాంగం ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఆ చట్టాలను కనీసం నామమాత్రంగా కూడా ఆచరణలో అమలుపర్చలేని పరిస్థితి ఏర్పడడం గమనార్హం. ఇందుకు ఉదాహరణగా కోడుమూరు మండలం క్రిష్ణాపురం గ్రామంలో ఒక టీడీపీ నాయకుడు ఏకంగా సాగు భూములపై కన్నువడ్డింది. దీంతో అదే గ్రామానికి చెందిన ఒక రైతును బెదిరించి రెండెకరాల భూమిని కొనుగోలు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ తరువాత సాగు భూమితో ఆ నాయకుడు అక్రమ మైనింగ్ వ్యాపారానికి తెరలేపారు. ఇక ఎముంది అన్నట్లుగా ఈ ప్రాంతంలో జరుగుతున ్న గాలి మరుల కంపెనికి అవసరమయ్యే మట్టిని యథేఛ్ఛగా తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. అంతే గాక ఈ అక్రమ మట్టి మాఫియాకు సరిహద్దు సమస్యను సృష్టిస్తూ అక్కడికి రెవెన్యూ,పోలీసు అధికారుల వెళ్లకుండా దృష్టిని మరిపించడం కొసమెరుపు. అదే విధంగా అక్రమ మట్టి దందాకు ఎలాంటి అడ్డంకులు రాకుండా మైనింగ్ అధికారులకు భారీగా ముడుపులు అందించడంతో పాటు వారికి మెచ్చే విధంగా విందులు కూడా ఇచ్చారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

ప్రేక్షక పాత్ర పోషిస్తున్న రెవెన్యూ,పోలీసులు ః అక్రమ మైనింగ్ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాల్సి న రెవెన్యూ,పోలీసులు అధికారులు

• వివరాలు 2లో

## హెచ్ఎన్ఎస్ఎస్ నుండి గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయండి : జిల్లా కలెక్టర్

**కర్నూలు, జూలై 23, ప్రభాతవార్త :**

కర్నూలు నగరానికి నీటి సమస్య తలెత్తకుండా నీటి పారుదల సలహా మండలి సమావేశ తీర్మానం ప్రకారం హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీరు విడుదల అవుతున్న సమయంలోనే గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్ఎన్ఎస్ఎస్ డిఈ ని ఆదేశించారు. బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం వద్ద హంద్రీ నీవా విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హంద్రీ నీవా ను పరిశీలిస్తూ నీటి ప్రవాహం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.. గతంలో మాదిరిగానే ఈసారి కూడా హంద్రీ నీవా నీటితో 68 చెరువులను కూడా నింపే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీర్ లను ఆదేశించారు... అదే విధంగా కాలువ వెంబడి ఉన్నటువంటి కృ ష్ణగిరి రిజర్వాయర్, పత్తికొండ రిజర్వాయర్ మరియు అన్ని తూముల ద్వారా ఆయకట్టుకు నీటిని ఇవ్వాలని కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లను ఆదేశించారు.. కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఇంచార్జి ఈ ఈ ప్రసాద్ రావు, డి ఈ ఈ కొండన్న, చెన్నయ్య, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..



## కూటమి పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

**ప్యాపిలీ జూలై23ప్రభాతవార్త:**

కూటమి పాలన పట్ల రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, డీసీఎంస్ చైర్మన్ నాగేశ్వరరావులు అన్నారు. మండల పరిధిలోని చిన్నపూదేళ్ల, పెద్దపూదేళ్ల, ప్యాపిలీ బీసీ కాలనీలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో కూటమి ప్రభుత్వం ముందు ఉందని తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి, అప్పుల పాలు చేశారని,కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే సంక్షేమాన్ని, ప్రగతిని అందిం



చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వం విధ్యంసంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో దశల వారీ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 80 శాతం నెరవేర్చినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్య తఇస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు,టీడీపీ ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి , ఖాజాపి రా, తొప్పెల శ్రీని వాసులు, అంకిరెడ్డి, రాజా నారాయణ మూర్తి, రాజా రవి తదితరులు పాల్గొన్నారు...

## రైతులకు అభివృద్దే టీడీపీ లక్ష్యం -ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల, జూలై. 23. ప్రభాతవార్త**

రైతుల అభివృద్దే టీడీపీ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడి ్డ అన్నారు. బుధవారం హెచ్ కైరవాడి సహకార సంఘం అవరణంలో ప్రాథమిక వ్యవసాయ సహకర పరపతి సంఘం మండల పాలక వర్గ సభ్యులు ప్రమాణా సీ ్వకార కార్యక్రమం జరిగింది.ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకార సంఘం అధ్యక్షుడిగా బి.తిమ్మారెడ్డి,డైరెక్టర్‌లుగా ఎం. ఆనంద్, బి.పెద్ద వెంకటరాముడుతో ప్రమాణా స్వీకారం చేయించారు.బీవీ దగ్ గర ఉండి వారిని తమ స్థానాలలో కూర్చోపెట్టారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష పదవీబాధ్యతలు చేపట్టిన తిమ్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో అందుబాటులో ఉండి,వారిని రుణాలు, ఎరువులు, అందస్తామని ఎమ్మెల్యే తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకానివ్వమన్నారు.తమను ఈ పదవులకు ఎంపిక చేసిన ఎమ్మెల్యే బీవీ కి రైతులకు,టీడీపీ కార్యకర్తలకు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య,గోనెగండ్ల సింగిల్ విండో అధ్యక్షుడు ఎస్వీ రామాంజి నేయులు,టీడీపీ మండల కన్వీనర్ తిరుపత య్యనాయుడు,భారతం రహంతుల్లా, కాంట్రాక్టర్ షేక్షావలి,రహంతుల్లా,రాజేష్,జయరామ్‌గౌడ్,అబు బకార్,శ్రీనివాసులు,రాంపురం రఫిక్, టీడీపీ నాయకులు,కార్తకర్యలు పాల్గొన్నారు.

## నదిలో మహిళ మృతదేహం లభ్యం

- గుర్తు తెలియని శవంగా కేసు నమోదు
- పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరుకు తరలింపు

**మంత్రాలయం, జూలై23, ప్రభాతవార్త;**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదిలో ఓ మహిళ మృతదేహం లభ్యమైనట్లు మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ బుధవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు మృతిచెందిన మహిళకు సుమారు 55 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు. మహిళ ఆకుపచ్చ చీర, జాకెట్ ధరించినట్లు తెలిపారు. వీఆర్వో భీమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## భర్తను హత్య చేసి.. డోర్ డెలివరీ చేసిన బార్య..!

: కళ్లలో కారం చల్లి అనంతరం హత్య

: పిడుగురాళ్లో హత్య నంద్యాలకు తరలింపు

: నంద్యాల పోలీసుల అదుపులో బార్య రమణమ్మ

**నంద్యాల, జూలై 23, ప్రబాతవార్తప్రతినిధి**



వివాహబందాలు నానాటికి తప్ప దోవ పట్టుతున్నాయి నూరేళ్ల కలిసి ఉంటామని పెళ్లి నాడు చేసిన బాసలుచేసిన దంపతుల జీవితాలు మూడు నాళ్ల ముచ్చ టగా మారి ఏకంగా విడాకుల వరకు పోతున్నాయి. కలకాలం పచ్చగా కాపురము చేయాల్సి న బార్యభర్తలు మధ్యలో విడిపోతు న్నారు. అపరంపరలో అనుమా నము అనే పేనుబూతము కూడా తోడు కావడముతో బార్యను భర్త హత్య చేయడము లేదా వివాహబందాన్ని మరచి మరొ కరితో వివాహేతర సంబందము పెట్టుకుని అతనితో కలిసి భర్తను హత్య చేయిస్తున్న సంఘటనలు రోజుకు ఒక చోటజరుగుతున్నాయి అలాంటి సంఘటన నంద్యాలో చోటు చేసుకుంది, నలువది వయ స్సులో ఉండి కుమారుడు, కోడ లు, కుమార్తెలు ఉన్న దంపతుల మద్య అనుమానము అనే భూతము రేగడముతో బార్య పుట్టినింటికి వెళ్లి అక్కడుండి భర్తను అక్కడికి పిలిపించి కళ్లలో కారంపొడి చల్లి హత్య చేసిన సంఘటన బుదవారము నూనె పల్లెలో వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలోని నూనెపల్లెకుచెందిన రమణయ్య, రమణమ్మ దంపతులు జీవనము సాగిస్తున్నారు. రమ ణయ పెయింటురు పని చేస్తు కుటుంబాని పోసిస్తున్నారు. వీరికి కుమార్తె, కుమారుబు కోడులు ఉన్నారు. వీరి వైవాహిక జీవిత ములో అనుమానం అనే భూతము ఏర్పడము జరిగింది. ఇలాంటి తరుణంలో బార్య రమణమ్మ పుట్టినిల్లు అయిన పల్నాడు జిల్లా పిడురాళ్లకు వెల్లడము జరిగింది. రెండు నెలల నుండి బార్య అక్కడే ఉంటుంది. ఇలాంటి తరుణములో నీ బార్యను తీసుకుని వెల్లాలని బావమర్దులు,పోన్ చేయడము, అలాగే నీవు వస్తే నీవెంట వస్తానని బార్య రమణమ్మపోన్‌లో మాట్లాడ ముతో అయన పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు వెళ్లడము జరిగిందని కుమార్తె,కోడులు చెబుతున్నారు. అయితే మరుసటి రోజు కారులో రమణయ్యను శవముతో ఇంటి వద్ద దించారని కుమార్తె చెప్పారు. మద్యం ఫుల్‌గా తాగి మృతి చెందానికి పిల్లను నమ్మించడముతో వారు అదే నమ్మి దహణము చేయ డానికి నిర్ణయించుకున్నారు. అయితే అనుమానము వచ్చి పోస్టుమార్టం చేయాలని కోరడము జరిగింది.దీనితో అక్కడ పలు అసక్తికర విషయాలు బయట పడ్డాయి. మద్యం సేవించి కాదని కళ్లలో కారు చల్లి హత్య చేశారని తేలడము జరిగిందని కుమార్తె వాపోయారు. అయితే తన తండ్రి ని తల్లి మామలు కలిసి హత్య చేశారని..

• వివరాలు 2లో

# ఏకరూప దుస్తులు వచ్చాయోచ్..!

**: విద్యార్థులకు పాఠశాల యూనిఫామ్ పంపిణి..**



**కోసిగి, జూలై 23, ప్రభాతవార్త :**
ఎట్టకేలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయి.. దీంతో ఎంఈవో-2 శోభారాణి ఆధ్వర్యంలో బుధవారం ఆయా పాఠశాలలకుపంపిణీ చేసారు.. పాఠశాలలు ప్రారంభమై ఈ విద్యాసంవత్సరానికి సంబందించి నెలన్నర అవుతున్నప్పటికి యూనిఫామ్‌లు రాకపోవడంతో విద్యార్థులుపాత యూనిపామ్‌లను వేసుకుని వచ్చేవారు. కాగా ఈ సారి ఈ దుస్తులు నాణ్యత కలిగి ఉండాలను ఉద్దేశ్యంతో విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ నేతృత్వంలోఏకరూప దుస్తులకు సంబందించి నాణ్యమైన బట్టలను నూలు మిల్లుల నుండి తీసుకురావడం కాస్తా ఆలస్యమైనట్లు అధికారులు తెలుపుతున్నారు. ఇకకోసిగి మండలంలో వివిధ కేటగిరిలకు సంబందించి 58 పాఠశాలలుండగా అందులో సుమారు 16వేల 66 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరందరి కోసం పాఠశాలల ప్రారంభం నుండే పుస్తకాలు, నోట్‌పుస్తకాలను అందించడం జరిగింది.. అయితే బ్యాగులు యూనిఫామ్‌ల విషయంలో కాస్తా నాణ్యత పాటించాలని వాటిని మంచిగా తయారు చేసి అందించేందుకు వ్యయప్రసాలు పడి తయారు చేసారు.. ఇందులో భాగంగానే ఇటీవలే బ్యాగులుఇచ్చారు. అయితే బ్యాగులలో ప్రభుత్వం ఇచ్చిన పుస్తకాలు సరిపోక పోవడంతో కొన్ని పుస్తకాలను ఇంటి వద్దనే ఉంచి రావాల్సి వచ్చేది..కానీ పుస్తకాలబరువును మోయలేక కొన్ని బ్యాగులు తెగిపోగా మరి కొన్ని బ్యాగులు చినిగిపోయినట్లు విద్యార్థులే తెలియజేస్తున్నారు.. మరి నాణ్యత కలిగిన ఆ బ్యాగులేచినిగిపోతే ఇక మరో నాణ్యత కలిగిన ఏకరూప దుస్తులు ఎంత కాలం వస్తాయోనని తల్లిదండ్రులు ఆందోళన పడుతున్నారు..అయితే ఈ యూనిఫామ్‌లనువిడి విడిగా ఇవ్వడంతో వాటిని కుట్టించుకుని వేసుకునే లోపు కుట్టు కాస్తా తెగిపోతుం దేమోనని వారు విస్మయం చెందుతున్నారు.. కాగా వీటిని దర్జి వద్దకుతీసుకెళ్లి కుట్టుంచుకోవాలంటే దుస్తులు విద్యార్థుల చేతికి వచ్చేలోపు ఎంత సమయం తీసుకుంటారో తెలియని పరిస్థితి.. గతంలో మాదిరిగానే పిల్లలకుముందుగానే సిద్ధం చేసి దుస్తులను అందిస్తే తమకు శ్రమ తగ్గుతుందనేది విద్యార్థుల తల్లిదండ్రుల వాదన.. మరి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నాదానిని అమలు చేసేందుకు అధికారులు ఎప్పుడు ముందుంటారు..ఇక ఏకరూప దుస్తులతో పిల్లలు టిప్పుటాప్‌గా పాఠశాలలకు వస్తుంటే ఎంతో అందంగాకనిపిస్తారని, దీనికి తోడు ప్రభుత్వం యూనిఫామ్ వేసుకున్న విద్యార్థులను అవలీలగా గుర్తు పట్టేందుకు ఈ ఏకరూప దుస్తులు ఎంతగానో దోహదపడుతాయి..ఏది ఏమైనా ఇన్ని రోజులకు ప్రభుత్వం యూనిఫామ్‌లను అందించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఇవి ఎంతకాలం వస్తాయో వేచి చూడాల్సిందే.

## జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్

**- సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు**
**- రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**



**దేవనకొండ, జూలై23, ప్రభాతవార్త;**
కర్నూలు జిల్లాలో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. బుధవారం టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో గుండ్లకొండ పంప్‌హౌస్ వద్ద జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పాల్గొని మాట్లాడారు. 2014-19 హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ.4182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులను టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. కాల్వ విస్తీర్ణాన్ని 10 మీటర్ల నుంచి 16.5 మీటర్ల వరకు వెడల్పు చేసి 40 టీఎంసీల నీటిని తరలించేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కానీ 2019-24 వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కేవలం రూ.515.78 కోట్లు ఖర్చు చేశారన్నారు. జీవోనంబర్ 30 ద్వారా రూ.1977 కోట్లు అంచనాలు పెంచుకుని దోచుకునే ప్రయత్నం గత ప్రభుత్వ పాలకులు చేశారని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం యేడాది పాలనలో హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 కింద రూ.3873 కోట్లు ఖర్చు చేసిందన్నారు. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి తాగునీటి సరఫరాకు అవకాశం లభిస్తుందన్నారు. అలాగే కాలువ వెడల్పుతో 3850 క్యూసెక్కులకు నీటి సామర్థ్యం పెరగనున్నదన్నారు. రాలయసీమను రతనాల సీమగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, రామారావు నాయుడు, రామదాసుగౌడ్, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, మల్లేపల్లి రంగడు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నిర్ధిష్ట వేగం.. సురక్షితంగా గమ్యం చేరండి..

**వెలుగోడు, జూలై23, ప్రభాతవార్త**



వాహనాలు నడిపే వారు నిర్ధిష్ట వేగంలో నడిపి సురక్షితంగా గమ్య చేరాలని ఎస్సై సురేష్ అన్నారు. బుధవారం స్థానిక తెలుగుగంగ జలాశయం వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబందించిన రికార్డులేని, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇలా పలు కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రహదారి సూత్రాలను పాటించాలన్నారు. సిబ్బంది మాధవస్వామి, నూర్ అహమ్మద్, మల్లికార్జున నాయక్‌లు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య యువ జన సంఘము ఆధ్వర్యంలో చికిత్సశిబిరం

**ఎమ్మిగనూరు రూరల్, జూలై 23, ప్రభాతవార్త :**



ఆర్య వైశ్య యువ జన సంఘము జిల్లా అధ్యక్షులు దేవకీ జనార్దన్ ఆధ్వర్యంలో యెమ్మిగనూరు పట్టణము వాసవి కల్యాణ మండపము నందు అక్యూ ప్రెషర్, మాగ్నేటికే చికిత్స, వైబ్రేషనే చికిత్స సూజోక్ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. కాబట్టి ప్రతి ఒక్క ఆర్య వైశ్య యువ జన సంఘము ప్రజలు ఉపయోగించుకోవాలని దేవకీ జనార్దన్ తెలియ జేశారు. డాక్టర్ ప్రమోదుకుమార్ మాట్లడుతూ ప్రతి ఒక్క ఆర్య వైశ్య యువ జన సంఘము ప్రజలు అక్యూ ప్రెషర్, మాగ్నేటికే చికిత్స, వైబ్రేషనే చికిత్స సూజోక్ చికిత్స శిబిరంలో మెడనొప్పి, తలనొప్పి, కీళ్ళ నొప్పి, కంటి సమస్యలు, రక్తపోటు, మధుమేహం, ఆసిడిటి, చెవి ముక్కు సంబంధిత సమస్యలు మరెన్నో వంద సమస్యలు చూడబడును. ఎలాంటి ఆపరేష న్ లేదు, ఔషదము లేదు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేదు కాబట్టి ఈ లాంటి అవకాశని ఉపయోగించాకోవాలని కోరారు. ఈ రోజు 23 తేదీ నుండి 27 తేదీ వరుకు ఐదు రోజు లు చూడబడును ఎంట్రీ ఫీజు రెండు వందల రూపాలు ప్రతి రోజు ఉదయము తొమ్మిది గంటల నుండి ఒంటి గంట వరకు, అలాగే సహాయకాలం నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు చూడబడును ప్రతి ఒక్క ఆర్య వైశ్య యువ జన సంఘము ప్రజలు, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించాకోవాలని దేవకీ జనార్దన్ తెలయజేశారు. రిజిస్ట్రేషన్ కొరుకు ఈ నంబర్ కు ఫోన్ చేయండి 8328407944, 9885956357, 9866155108, 9989070308, 9441807339. ఆర్య వైశ్య యువ జన సంఘము నాయకులు తక్కాశిలా బాలాజీ శెట్టి జిల్లా సెక్రటరీ, పెద్ద సుబ్రహ్మణ్యం శెట్టి తాలూకా అధ్యక్షులు, చెరుకు రమేష్ శెట్టి, శ్రీ కాంత్, మంచికంటి పవన్, కుమార్ పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి ట్యాంకుల పరిశీలన

**ఆత్మకూరు, జూలై23, ప్రభాతవార్త :**



గ్రామాలలో జల్జీవన్ మిషన్ ద్వారా జరిగిన పనులను, నీటి ట్యాంకులను పరిశీలన చేయడం జరిగిందని ఢిల్లీ నేషనల్ వాష్ అధికారి సిరంజి సుఖియా అన్నారు. బుధవారం మండల పరిధిలోని శ్రీపతిరావుపేట, బాపనంతాపురం, కొత్త రామాపురం గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఓహెచ్ఎస్ఆర్, జిఎల్ఎస్ఆర్ ట్యాంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిని పరిశీలించి పరీక్ష చేసి నీటి యొక్క నాణ్యతను పరిశీలించడం జరిగిందన్నారు. వీరి వెంటా ఆత్మకూరు ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ ఉమాకాంత్‌రెడ్డి, నందికొట్కూరు డీఈ శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ సయ్యద్ ఉమర్, డిప్యూటి ఎంపిడిఓ బాలు నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పక్కిరయ్య, డిస్టిక్ కన్సల్టెంట్ ఎస్‌బిఎం విజయ్‌కుమార్, జెజెఎం థర్డ్‌పార్టీ థామస్, పంచాయతీ కార్యదర్శి శివలింగం, ఎస్‌బిఎం ఎంఆర్‌సిలు నాగన్న, చెంచయ్య, ఈఏ స్వప్న, గ్రామ సర్పంచ్ వాణి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామ శానిటేషన్ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు

**ప్యాపిలి, జూలై23, ప్రభాతవార్త :**



మోటార్ వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎంవిఐ క్రాంతికుమార్ హెచ్చరించారు. ప్యాపిలి పట్టణ సమీపంలో బుధవారం వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబుల దేవరపలి 27 మంది స్కూలు విద్యార్థులతో వెళుతున్న ఆటో రికార్డులు పరిశీలించి ఫిట్నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్, ఆటో డ్రైవర్ కు లైసెన్సు లేని కారణంగా 23,810/ రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. పరిమితికి మించిన లోడుతో ప్రయాణిస్తున్న బనగానపల్లికి చెందిన లారీకి 47 వేల రూపాయల జరిమానా విధించి పోలీస్ స్టేషన్ కు తరలించనట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు.

## పారిశుద్ధ్య పనులు ప్రారంభించిన కార్మికులు

**కొలిమిగుండ్ల, జూలై 23, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గత 15 రోజుల నుండి పారిశుద్ధ్య పనులు కార్మికులు నిలిపివేశారు. కారణం కార్మికులకు జీతాలు ఇవ్వనందున పారిశుద్ధ్య పనులు నిలిపివేసినట్లు తెలిపారు. ఎంపీడిఓ శివప్రసాద్‌రెడ్డి చొరవతీసుకొని బుధవారం స్వయంగా కార్మికుల వెంట ఉండి పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. పారిశుద్ధ్య పనులు నిలిపివేయడం వల్ల రోడ్లమీద చెత్తాచేదారంతో నిండిపోయాయి. బుధవారం పనులు ప్రారంభించడంతో రోడ్లు అన్ని క్లీన్‌గా ఉన్నాయి. మండల కేంద్రంలోని ప్రజలు పారిశుద్దపనులుచేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- టీడీపీ నాయకులు**

**కౌతాళంరూరల్, జూలై23, ప్రభాతవార్త;**



ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వచ్చే నాలుగేళ్ల పాలనలో మంత్రాలయం నియోజకవర్గాన్ని కూటమి ప్రభుత్వం అన్నివిధాలా చేస్తుందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి తనయుడు రాకేష్‌రెడ్డి, సోదరులు రాజారెడ్డి, కౌతాళం సొసైటీ బ్యాంకు చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, టీబీపీ చైర్మన్ టిప్పుసుల్తాన్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రమైన కౌతాళంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, సీఎం చంద్రబాబునాయుడి ప్రభుత్వ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ద్వారా పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా రూ.2601 బడ్జెట్‌తో యేడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారన్నారు. 204 అన్నా క్యాంటీన్లను పున: ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు ఉపయోగ పడుతున్నాన్నారు. మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి దిగ్విజయంగా పరీక్షలు పూర్తి చేసిందన్నారు. తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులందరూ లబ్ధి పొందారన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తాడన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రామలింగ, ముకన్న, డా.రాజానంద్, గిరి, అయ్యప్ప, రమేష్, నరసప్ప, పాఠశాల చైర్మన్లు లింగేష్, దేవేంద్ర, తెలుగు యువత నాయకులు గొట్టయ్య, నబి, అమ్ముపలి, నాగరాజు, ఈరన్న, గురు, ఈరన్న, గోపాల్, శివప్ప, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల బందోబస్తు మధ్య ఉపాధి హామి పనుల సామాజిక తనిఖీ

**చాగలమర్రి, జూలై 23, ప్రభాతవార్తః**



మండల కేంద్రమైన చాగలమర్రిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు మధ్య గ్రామీణ ఉపాధి హామి పథకం సామాజిక తనిఖీ బుధవారం నిర్వహించారు. ఈసందర భంగా సామాజిక తనికీ జవాబుదారి తనం పారదర్శక సంస్థ ఉపాధి హామి జిల్లా పర్యవేక్షన అధికారి సత్యనారాయణ అధ్యక్షతన ఓపెన్ ఫోరం నిర్వహించారు. సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్‌పర్సన్ కొర్ర భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామాల వారిగా లెక్కల అంచన వివరాలు జిలా రిసోర్స్‌పర్సన్‌చదివి వినిపించారు. సోషల్ అడిట్‌లో తేల్చిన అవినీతి రూ.19,91,985గా తేల్చారు. ఇందులో సామాజిక తనిఖీ బృందం రూ.50,550లు రికవరీ చేయగా రూ.18 వేలు పెనాల్టీ వేయడం జరిగింది. రూ.41,210లు సరిదిద్దగా రిప్లాంటేషన్‌పేరుతో రూ.3,24,934లు తేల్చారు. గ్రామాల వారిగా బ్రహ్మణపల్లె రూ.1404 రికవరీచేయగా రూ.5 వేలు అవినీతిగా గుర్తించారు. మద్దూరు 9,00,055 రిప్లాంటేషన్ చేసి 29,654లు అవినీతి అని తేలా చ్చారు. శెట్టివీడులో రూ.62,109, రాంపల్లి రూ.58,658లు, మల్లివేముల రూ.5400, రీకవరీ ప్లాంటేషన్ 32,814, చిన్నవంగలి రూ.62,814, గొట్లూరు 3045 రికవరీ చేయగా రూ.38,306 అవినీతి జరిగినట్లు తెలిపారు. పెద్దబోధనం రూ.2066 రికవరీ చేశారు. భూజునూరు 93,329లు, చింతలచెరువు రూ.7,57,667లు, కదిరిపురం తాండ రూ.93,300లు, కలుగొట్లపల్లె రూ.20,616లు చిన్నబోధనం రూ.41,703లు, డివనిపెంట రూ.94,313లు, తోడేండ్లపల్లె రూ.1,99,177లు, పెద్ద వంగలి రూ.18,416లు, ముత్యాలపాడు రూ.2,18,246లు, చాగలమర్రి రూ.37,336లు, అవినీతిగా తేల్చారు. ఈతనిఖీల్లో ఏపీడి సాంబశివరావు, ఎంపీడిఓ రాజేంద్ర ప్రసాద్, ఎంపీపీ వీరభద్రుడు, ఏపీఓలునిర్మల, కాశీం వలి, సర్పంచ్ గోవిందయ్య, ఎంపీటీసీ నరసింహులు, ఏఈ కొండారెడ్డి, పశువైద్యాధికారి సాయిబాబా, సామాజిక తనిఖీ బృందం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జేసీబీనీ ఏర్పాటు చేసుకుని చెత్తను తొలగించిన ప్రజలు

**- పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎత్తివేయించడంలో అధికారుల అలసత్వం...**
**- ఇబ్బందులు పడిన ప్రజలు**

**కౌతాళం, జూలై23, ప్రభాతవార్త;**



గత కొన్ని నెలుగా కౌతాళంలోని పారిశుద్ధ్యం లోపించింది. ఎక్కడ పడితే అక్కడ చెత్త నిల్వ ఉండిపోయింది. స్థానికంగా ఉండే దుకాణదారులు, ప్రజలు పంచాయతీ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదు. దీంతో దుకాణదారులు, ప్రజలు సొంతంగా డబ్బులు పోగు చేసుకుని జేసీబీని ఏర్పాటు చేసుకుని చెత్తాచెదారాన్ని తొలగించారు. కాలువలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వం పట్ల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్తపేరుకుపోయి కంపు కొడుతున్నా పట్టించుకోరా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించేందుకు ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

## యూరియా అధిక ధరలకు విక్రయించినట్లు తెలిస్తే లైసెన్సులు రద్దుచేస్తాం

**రుద్రవరం, జూలై 23, ప్రభాతవార్తః**



యూరియా అధిక ధరలకు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత డీలర్ల లైసెన్సులు రద్దుచేస్తామని ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయశేఖర్ తెలిపారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో మండలంలోని ఎరువులు, మరియు పురుగు మందులు విత్తనాల డీలర్లతో సమీక్షసమావేశం ఏర్పాటు చేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు విజయశేఖర్ మాట్లాడుతూ యూరియా అధిక దరలకు అమ్మినట్లు తమదృష్టికి వస్తే అటువంటి దుకాణాల లైసెన్సులు రద్దుచేయబడతాయని వారు హెచ్చరించారు. ప్రతి డీలరు ఎరువులు, పురుగు మందులు విత్తనాలు ప్రభుత్వం నిర్ధేశించి ధరలకు మాత్రమే అమ్మాలని వారు తెలిపారు. కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా గుర్తింపుతోకూడిన రసీదులు ఇవ్వాలన్నారు. అలాగే స్టాక్‌బోర్డు, స్టాకు రిజిష్టర్, బిల్లు బుక్స్ తప్పనిసరిగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. డీలర్లు అందరు తప్పనిసరిగా నెలవారి స్టాక్ రిపోర్టు ఖచ్చితంగా మండల వ్యవసాయ అధికారికి అందజేయాలని ఆయన తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందజేయాలని డీలర్లకు సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారులు రాజు, పహిమా తబస్సుం మరియు దుకాణాదారులు పాల్గొన్నారు.

## చెంచులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

**కొత్తపల్లె, జూలై 23, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని ఎదురుపాడు చెంచుగూడెం వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు లింగాల నాగరాజు డిమాండ్ చేశారు. ఆయన బుధవారం ఎదురుపాడు చెంచుగూడెం సందర్శించి చెంచుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఐటిడిఏ అధికారుల నిర్లక్ష్యంతో గూడెం వాసులకు కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. వెంటనే ఐటిడిఏ అధికారులు ఎదురుపాడు చెంచుగూడెం సందర్శించి చెంచుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున అందోళన చేపడతామని హెచ్చరించారు.

## విద్యార్థులకు శక్తియాప్‌పై అవగాహన

**పాములపాడు రూరల్, జూలై 23, ప్రభాతవార్తః**
పాములపాడు జడ్పీహెచ్ స్కూల్ నందు విద్యార్థులకు శక్తియాప్‌పై అవగాహన కల్పించారు. చట్టాలపై విద్యార్థులు అవగాహనపెంచుకోవాలన్నారు. బాల్య వివాహాలు, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. కొత్తవ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విద్యార్థినిలను ఏవరైనా ఇబ్బందులు పెట్టినా వేదింపులకు గురిచేసినా పోక్సో చట్టాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 100కు డయల్ చేసి రక్షణ పొందాలన్నారు.

## కొండలు, గుట్టలను.. కొల్లగొడుతున్నారు ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలను మూట గట్టుకుంటున్నారు. దీంతో కళ్ల ముందే అక్రమంగా మట్టిని తరలించే వాహనాలు కనిపిస్తున్నా .. వాటిపై అటు వైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలా ఎవరికి వారు వారి విధులను దాటవేయడంతో ఆయా గ్రామాలలో ఉండే సహజ వనరులు ఆవిరైపోతున్నాయి. అధికారం ఎవరిది ఉంటే వారిదే పెత్తనం అన్నట్లుగా అంతటా అక్రమ మైనింగ్‌కు వ్యాపారాలకు అడ్డుఅదుపుల్లేకుండా పోతున్నాయని జనం నుంచి వస్తున్న మాటలివి.

**తమ పరిధిలో లేదని విఆర్వో వివరణ :** కోడుమూరు మండలం క్రిష్ణాపురం గ్రామ పరిధిలో మట్టిని తరలిస్తున్నారన్న విషయాన్ని గ్రామ గ్రామ విఆర్వో సూర్యబాబును వివరణ కోరగా ఆ ప్రాంతం తమ పరిధిలోకి రాదని సమాధానం ఇచ్చారు.

## భర్తను హత్య చేసి.. డోర్ డెలివరీ చేసిన బార్య..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కుమార్తె అరోపించారు. దీనితో నంద్యాల పోలీసులు బార్య రమణమ్మ అదుపులోకి తీసుకుని విచారణచేస్తున్నారు.అయితే మద్యము ఫుల్‌గా త్రాగి మృతి చెందడాని బార్య రమణమ్మ బొంగుతున్నట్లు పోలీసులు అంటున్నారు. పల్నాడు జిల్లా పిడుగు రాళ్ల పోలీసులకు కూడా నంద్యాల పోలీసులు సమాచారము ఇవ్వడముతో వారు కూడా నంద్యాలకు చేరుకున్నారు. అసలు బార్య ఒక్కరే హత్య చేశారా లేక మరికొంతమంది కలిసి హత్య చేశారా?అనే కోణము పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.దర్యాప్తులో ఎవరు కొంత మంది హత్యలో పాల్గొన్నారు అనేది తేలితే మరికొంత మందిని అరెస్టు చేయవచ్చుని సమాచారము.

## సంక్షేమ హాస్టళ్లలో.. విద్యార్థుల ఇక్కట్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దీంతో సరుకుల కోసం హాస్టల్ వార్డెన్లు కిరాణ షాపుల్లో అప్పులతో సరకులు తెప్పించుకుంటున్నారు . సకాలంలో ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవటంతో వార్డెన్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులపై సరుకులు సరాఫరా చేసే వ్యాపారులు నాసి రకం సరుకులు సప్లమ్ చేస్తున్నారు. వారం వారం విద్యార్థులకు నాన్ వెజ్ లోనూ నాణ్యత లోపిస్తుంది. అలాగే రోజు వారి గుడ్లు నాసిరకంగా ఉంటున్నాయి . రోజు వారి ఆహార మెనును కూడా సరిగా పాటించటం లేదు. ఉదయం అల్పాహారము. మధ్యాహ్నం, రాత్రి భోజనాలు సరిగా అందించటం లేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. చాలా చోట్ల హాస్టల్ వార్డెన్లు విధులకు సరిగా హాజరు కావటం లేదు. బినామీలను పెట్టి పైరవీలు నడుపుతున్నారనే ఆరోపణలున్నాయి . హైకోర్టు హెచ్చరికల నేపథ్యంలో పరిస్థితులు మెరుగు పడతాయో లేదో చూడాలి. గతంలో జిల్లా కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు, న్యాయమూర్తులు సైతం హస్టళ్ళ తనిఖీ చేసేవారు, హాస్టళ్ళలో బసచేసేవాళ్లు . ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మండల, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు హాస్టళ్ళ తనిఖీలు నిర్వహించేవారు. ఇప్పుడు ఆపరిస్థితులు కనిపించటం లేదు.

## బీజేపి జిల్లా ఉపాధ్యాక్షుడుగా మానపాటి

**నందికొట్కూరు, జూలై 23, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యాక్షుడుగా మానపాటి శ్రీనివాసగౌడ నియమితులయ్యారు. బుదవారం రాష్ట్ర కమిటీ పార్టీలో జిల్లాలో నూతనంగా ఉపాధ్యాక్షులను కార్యదర్శిలను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు అభిరుచి ప్రకటించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో ఇటీవలే మానపాటి శ్రీనివాసగౌడ కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేసి భారీ సంఖ్యలో తన అనుచరవర్గంతో జిల్లా నాయకుల సమక్షంలో బిజేపిలో చేరారు. అప్పటి ఉండి నియోజకవర్గంలో బిజేపిని బలోపితం చేసేందుకు కృషి చేస్తున్నారు. తనపై పార్టీ అధిష్టానం నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యాక్షుడుగా నియమించిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలో బిజేపిని స్తానిక నాయకులను, కార్యకర్తలను కలుపుకొని బలోపితం చేస్తామని, అధిష్టానానికి గౌడ కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజనులపై జరుగుతున్న దాడులపై ఉద్యమిద్దాం

**- నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ ఇన్‌చార్జి మోపిరి సూర్య ఎరుకుల**

**ఆదోనిలీగల్, జూలై23, ప్రభాతవార్త ;**
ఆదోని నియోజకవర్గంలో కూటమి (బీజేపీ) ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లో గిరిజనులపై జరిగిన దాడులకు నిరసనగా త్వరలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ ఇన్‌చార్జి మోపిరి సూర్య ఎరుకుల అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ త్వరలో కర్నూలు నుంచి శ్రీకాకుళం వరకు 26 జిల్లాల్లో ఉన్న గిరిజన నాయకుల సమక్షంలో ఆదోని సబ్‌కలెక్టర్, డీఎస్పీ కార్యాలయం ముందు భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.ప్రపతిఒక్క కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు పాల్గొనాలన్నారు.

## కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత.. ఇచ్చింది గోరంత

**ఆళ్లగడ్డ, జూలై 23, ప్రభాతవార్తః**
కేంద్ర ప్రభుత్వం విభజనచట్టం ప్రకారం నవ్యాంధ్రకు ఇవా ్వల్సింది కొండంత ఉండగా ఇచ్చిన గోరంత మాత్రమే అని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రానికి సంజీవి లాంటి ప్రత్యేక హోదాకు కేంద్రంలోని మోడీ ప్రభుత ం పంగనామాలు పెట్టిందన్నారు. రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ తరహా ప్రత్యేక ప్యాకేజికి తిలోదకాలు ఇచ్చిందని జాతీయ ప్రాజెక్టు పోలవరం నత్తనడకన సాగుతుందని రాజధానికి కేంద్రం గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వడం లేదన్నారు. కడప జిల్లాలో సేల్ ఆధ్వర్యంలో ఉక్కు కారా ్మగారం నిర్మాణం కాలేదు. దుగ్గరాజపట్నం ఓడ ఊసేలేదని, విశాఖ విజయవాడ మెట్రో రైళ్ళ ప్రస్తావన లేదని కాకినాడ మెట్రో కాంప్లెక్స్ అ డ్రస్‌లేదన్నారు. 9,10 షెడ్యూల్‌లోని సంస్థలు రాష్ట్రానికి లేదని, విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలు అభివృద్ధి చేయలేదు.మోడీ ప్రభుత్వంమోసకారి తనం ప్రాంతీయ పార్టీల చేతగానీ తనం ఇందుకు కారణాలని ఆయన అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి వుంటే ఇవన్ని పూర్తి అయ్యేవని సింహాద్రి, స్వర్ణాంధ్ర అయి ఉండేదన్నారు. ఈసమావేశంలో ఆళ్లగడ్డ కాంగ్రెస్‌పార్టీ కో ఆర్డినేటర్ బరగొడ్ల ఉశేన్ బాషా, ఆళ్లగడ్డ కాంగ్రెస్ టౌన్ సుధీర్‌పాల్, రాష్ట్ర మైనార్టీ సెక్రెటరీ షంషుల్ హాక్, జిల్లా అధికార ప్రతినిధి వై సంజీవకుమార్,మండల అధ్యక్షుడు గోల్డ్ హుసన్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వేస్లి, జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ బైకు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయలు

**రుద్రవరం, జూలై 23, ప్రభాతవార్త ః**
మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో బైక్‌పై నుండి పడి దస్తగిరి అనే వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు టి లింగం గ్రామానికిచెందిన దస్తగిరి బుధవారం మోటార్ బైక్‌పై ఆళ్లగడ్డకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా నరసాపురం గ్రామ సమీపంలోని నేరేడు తోట వద్ద బైక్ అదుపుతప్పి కిందపడడంతో ఆతనికి తీవ్రగాయాలు అయ్యాయన్నారు. దీంతో అక్కడున్నకొందరు అతన్ని వెంటనే 108 వాహనం ద్వారా ఆళ ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు.

## సంచార చికిత్స ప్రొగ్రాంను పరిశీలించిన రాయలసీమ రీజినల్ మేనేజర్ ఇక్బాల్

**రుద్రవరం, జూలై 23, ప్రభాతవార్తః**
మండలంలోని అప్పనపల్లెగ్రామంలో బుధవారం నిర్వహించిన సంచార వైద్యచికిత్స ప్రొగ్రాంను రాయలసీమ 104 రీజినల్ మేనేజర్ ఇక్బాల్ అకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు నిర్వహించే సంచార చికిత్స వైద్య ప్రొగ్రాంను ఆయన పరిశీలించి 104 వాహనం ద్వారా మెరుగైన వైద్యసేవలను ప్రజలకు ఇంటింటికి ఎలా అందిస్తున్నారో అని ఆయన తెలుసుకున్నామన్నారు. 104 సిబ్బంది ప్రజలకు అందించే సేవల పట్ల మెరుగైన స్పందన రావడంతో 104 సిబ్బందిని ఆయన అభినందించారు. అలాగే వైద్యాధికారిని కావ్యతో మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహించి ప్రజలకు వర్షాభావం పట్టి రోగాల భారీనపడకుండా ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయాలన్నారు. ఈయన వెంట నంద్యాల జిల్లా డిస్ట్రిక్ మేనేజర్ రఫీ, ఎంఎల్‌హెచ్‌పి సువర్ణ, అనసూయమ్మ, 104 డేటా ఎంట్రి సిబ్బంది ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## మహిళలకు ఆర్థికంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యం

**- రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**
**- మహిళలకు అక్షిత ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ**

**దేవనకొండ, జూలై23, ప్రభాతవార్త;**



మహిళలకు ఆర్థికంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రమైన దేవనకొండలోని ఎఫ్ఆర్ హైస్కూల్‌లో అక్షిత ఫౌండేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో దేవనకొండ, పల్లెదొడ్డి, నేలతలమర్రి, కె.వెంకటాపురం, తిప్పతలమర్రి గ్రామ పంచాయతీల్లో పేద మహిళలకు సగం ధరలకే కుట్టు మిషన్లను అందించారు. ఈ మేరకు రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప చేతులమీదుగా వంద కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహిళలు కుట్టులో మంచి నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. కుట్టుమిషన్ల ద్వారా ఆర్థికంగా ఎదగాలన్నారు. అక్షిత ఫౌండేషన్ వారు గ్రామాల్లో కుట్టుమిషన్ ట్రైనింగ్ ఏర్పాటు చేసి మహిళలకు నేర్పించి వారిలో ఆర్థిక స్వాలంబనకు కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామాంజనేయులు, మల్లెపల్లె రంగడు, రాజశేఖర్‌గౌడ్, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అబివృద్ది కోసం తనకళ కోస కాదు కమీషన్‌ల కోసమే ప్రాజెక్టులు..

**: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తులశిరెడ్డి**



**కోవెలకుంట్ల, జూలై 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాజెక్టులు నిర్మించి రాయసీమను సశ్యశామలము చేయాలనేది అయన కళ కాదని కేవలము కమీషన్‌ల కోసము పూర్తి కాని ప్రాజెక్టుల నిర్మాణము చేపట్టుతున్నారని కాంగ్రెస్ పార్టి సీనియర్‌నాయుడు తులశిరెడ్డి అరోపించారు. బుదవారము బనగానపల్లె ఇంచార్జి బాలుయాదవ్ అద్వర్యంలో కార్యకర్తల కోవెల కుంట్లలో సమావేశం నిర్వ హించారు. తులశిరెడ్డి టిడిపి, వైసిపి రెండు దోందుదొందేనాన్నారు. వారు చేసే వాటికి రాష్ట్రంఅప్పుల ఊబిలో కూరుకు పోయిందన్నారు. కేవలము 14 నెలల్లో చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం లక్ష 86వేల కోట్లు అప్పు చేసిందాన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన పేరుతో ప్రజలను మభ్యపెట్టు తుందన్నారు. నాడు ,మేము చేసింది సుపరిపాలన అన్నారు. ఉమ్మడిరాష్ట్రంలోనే ఎస్సిలకు 15 శాతము, యస్టలకు 6శాతము బిసిలకు 20 శాతము మైనార్టిలకు 4శాతము రిజర్వేషన్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే మహిళలకు 33శాతము రాజీకీయాల్లో 50శాతము రిజర్వేషన్ కల్పించిన ఘనతమాదే అన్నారు. అలాగే ఎశైలం హంద్రీనీవా, గాలేరునగిర సుజలస్రవంతి లాంటి ప్రాజెక్టులు నిర్మాణము చేపట్టామన్నారు. అలాగే విశాఖ స్టీలన ప్లాంటు ఏర్పాటు చేవామన్నారు. వాటితో పాటు అరోగ్యశ్రీ, 108, 104లాంటి ఏర్పాటు చేసి ప్రజల అరోగ్యమును పరిరక్షించామన్నారు. అలాగే 2004 నుండి 2014 వరకు రాష్ట్రంలో 65వ వేల పక్కార గృహాలు పేదలకు నిర్మించామన్నారు. మేము చేపట్టిన బంగారు తల్లి, అభయ హస్త లాంటి పథకాలను వైసిపి. టిడిపి ప్రభుత్వాలు రద్దు చేశాయన్నారు. నేడే రాష్ట్రంలో ఎక్కడ చూసిప మద్య, జూదం గంజాయి లాంటివి విచ్చల విడిగా సాగుతున్నాయని చెప్పారు. 72 ఏళ్ల స్వాతంత్రముతో కేంద్రములో రాష్ట్రంలో తాము 52ఏళ్ల పాలించామన్నారు. నేడు వైసిపి 5 సంవత్సరాలు తెలుగు దేశం 14సంవత్సరాలు మాత్రమే పాలించాయన్నారు. 2029లో కేంద్రములో రాష్ట్రంలో షర్మిలమ్మ సారథ్యము అదికారములోకి వస్తామని రాహుల్ గాంధీ ప్రదాని అవుతున్నారని చెప్పారు. నాడు వైసిపి నేడు తెలుగు దేశం ప్రభుత్వాలు మద్యం పేరుతో దోచుకుంటున్నారని అరోపించారు లేక పోతు ఎన్నికల సమయంలో ఒక్కోక్క నియోజక వర్గంలో 30,40 కోటులనఎలా ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు పోలవరము బనక చెర్ల నిర్మిణము పూర్తి కాదుకాని అవి కేవలము గుదిబండగా మారుతాయని చెప్పారు. పోలవరము ఎత్తు 150 అడుగులు ఉండాలి కాని కేంద్రము అనుమతి కేవలము 130 అడుగులకు మాత్రమే అనుమతి ఇచ్చిందన్నారు. అలాగే తెలంగాణాకు ఎపి బాబు తాకట్టు పెట్టుతున్నారని అరోపించారు. వారు ఎత్తు పెంచుకుంటు పోతుంటే ఇయన ఉన్న వాటిని కాపాడకుండా కొత్త వాటిని నిర్మిస్తానని వాటిని నిర్మాణము తన కళ అంటున్నారు.అయన కళ కాదు కేవలము కమీషన్‌ల కోసమే వాటిని నిర్మాణము చేపట్టారని అరోపించారు. లిక్కరు స్కాములో జగన్ అరెస్టు కావడము తథ్యమన్నారు. చట్టం తన పని తాను చేసుకుటంట పోతుందని చెప్పారు. అప్పటికే అయనపై 11ఈడి కేసులున్నా యన్నారు. తెలంగాణాలో కాళేశ్వరము ఎలాగో మన రాష్ట్రంలోపోలవరము కూడాఅలాగే అన్నారు. ఉన్న ప్రాజెక్టులకు నిదులు లేవు కాని కొత్త వాటిని ఎలా నిర్మాణము చేస్తారని అరోపించారు. ఈయన తెలంగానకు ప్రాజెక్టులను తాకట్టు పెట్టుతున్నారని అరోపించారు. ఇప్పటికే పోలవరము 82 వేల కోట్లు పెట్టారని అయిన కూడా అది బహుళార్థక ప్రాజెక్టు కాదన్నారు. కేవలము ప్రాజెక్టు మాత్రమే అని విమర్శించారు. ఈయన నిర్మించే ప్రాజెక్టులకు పెట్టుబడి 50శాతము విదేశాలనుండి అప్పులు, 20కాంట్రాక్టర్లు, 10శాతము కేంద్రము 10 శాతము రాష్ట్రం వాటా అంటా ఇది సాద్యమైన పని కాదని అరోపించారు.

# ఇంటింటికి తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**కొత్తపల్లె, జూలై 23, ప్రభాతవార్త:**



ఇంటింటికి తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎర్రమఠం చెంచూ గూడెం, జానాల గూడెం, బలపాల తిప్ప, పాత సిద్దేశ్వరం గ్రామాలకు జలజీవన్ పథకం కింద ప్రతి ఇంటికి కొళాయిలు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు కావడంలో ఆయన బుధవారం ఆగ్రామాలను సందర్శించారు. చేపట్టాల్సిన పనులపై ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జుబేర్‌కు పలు సూచనలు ఇచ్చారు. అలాగే సంగమేశ్వరం పబ్లిక్ టాయిలెట్లు మంజూరు కావడంతో నిర్మాణం చేపట్టేందుకు స్థలాన్ని పరిశీలించారు. త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఎర్రమఠం గ్రామ సర్పంచ్ బాల యల్లయ్య, సంగమేశ్వరం ఆలయ పురోహితులు తేలకపల్లి రఘురామశర్మ పాల్గొన్నారు.

# క్రిష్ణగిరి మోడల్‌స్కూల్‌కు బస్సు ఏర్పాటు చేయాలని ధర్నా



**వెల్దుర్తి, జూలై23, ప్రభాతవార్త :** వెల్దుర్తి నుంచి క్రిష్ణగిరి మోడల్‌స్కూల్‌కు ఆర్‌టిసి బస్సు సర్వీసును ఏర్పాటుచేయాలని కోరుతూ బుధవారం సిపిఐ,ఏఐఎస్ఎఫ్ నాయకులు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న,సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ,నాయకులు,విద్యార్థులు,తల్లితండ్రులతో కలిసి ఆటోలు నిలబడే ప్రాంతమైన వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాల ఎదుట ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులు లేక ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులు నిత్యం వెళ్తున్నారన్నారు.అప్పుడప్పుడు ప్రమాదాలు జరిగి విద్యార్థులు గాయపడిన సంఘటనలు ఉన్నాయి.ఇదే పాఠశాలకు వెల్దుర్తి మండలం నుంచి దాదాపు 150 మంది వెళ్తున్నారన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే స్వంత మండలంలోనే ఈ పాఠశాల ఉందని ఎమ్మెల్యే చొరవ తీసుకొని విద్యార్థుల సౌకర్యంకై ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి బస్సును పునరుద్దరించాలన్నారు.విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోతే ఉద్యమాలు తప్పవన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు అడవిరాముడు, హేమంత్, సాయితేజ, సిపిఐ మండల నాయకులు చిన్నమాదులు, శివ, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలను సీఎం గారి దృష్టికి తీసుకెళ్లండి..

**ఆదోని రూరల్, జూలై 23, ప్రభాతవార్త :**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7వేల మంది ఉద్యోగులకు అండగా నిలవాలని టిడిపి ఎమ్మెల్సీ బీటి నాయుడుకి జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ కోరారు. బుధవారం ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఆయన స్వగృహంలో కలిసి సన్మానించిన అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వివరిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ఉద్యోగస్తులు మాట్లాడుతూ జీతాల పెంపు, గ్రేడ్ ఫిక్సేషన్, 23 పిఆర్సి, గ్రాట్యూటీ, హెల్త్ కార్డు తదితర సమస్యలపై ఎమ్మెల్సీకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఉద్యోగులు ,జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, అయ్యన్న,షేకన్న,జణయ్య ,శేషగిరి, శంకర్, శ్రీనివాసులు, ఆనంద్, చిన్న నాగన్న, సుధాకర్, హనుమేష్, చంద్ర శేఖర్. మొదలగు వారు పాల్గొన్నారు

# విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం..!

**: బీసీ రాజారెడ్డి**

**బనగానపల్లె రూరల్, జూలై 23, ప్రభాతవార్త :**



హాస్టల్ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే సదుద్దేశంతో బనగానపల్లె పట్టణం రవ్వలకొండలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో తమ సొంత డబ్బులతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురుకుల పాఠశాల హాస్టల్ నందు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు బీసీ రాజారెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ... నా తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రభుత్వ హాస్టళ్లలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం గురుకుల పాఠశాల హాస్టల్ , కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 15 రోజుల లోపు వాటర్ ప్లాంట్స్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో , హాస్టళ్ల నందు మంచి విద్యాబోధన , వసతి సౌకర్యాలు ఉండడంతో చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులు ఇక్కడికి వచ్చి విద్యనభ్యసించేందుకు ఇష్టపడుతుండడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల సూచనలు,సలహాలు పాటిస్తూ క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద విద్యార్థుల సంక్షేమం కోసం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో, హాస్టళ్లలో మంచి ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చూడాలన్నారు. బనగానపల్లె పట్టణ పరిధిలోని ప్రభుత్వ హాస్టళ్లలో మాత్రమే ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని, వాటర్ ప్లాంట్ కావాల్సిన వారు తనను సంప్రదిస్తే స్థల పరిశీలన చేసి ఏర్పాటు చేస్తామని బీసీ రాజారెడ్డి తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ గారు కౌన్సిలర్లను కించపరిచకండి : వెల్లాల.లలితమ్మ

**ఆదోని, జూలై 23, ప్రభాతవార్త :**



ఆదోని మున్సిపాల్ కమీషనర్ ఎం.కృష్ణ, చైర్మన్ లోకేశ్వరి ఇరువురు పట్టణములో ఏదైనా వార్డులో పర్యటించే టప్పుడు ఆ వార్డు కౌన్సిలర్లకు కనీస సమాచారం ఇవ్వ కుండా పర్యటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని వెల్లాల లలితమ్మ తెలిపారు. మీకు అవార్డు ప్రజలు రాతపూర్వక పిర్యాదు చేసివుంటే ఆ వార్డులో పర్యటించి వెంటనే సమస్య పరిష్కారం చేసేట్లు అయినా లేదా అత్యవసర పరిస్థితుల్లో పర్యటించిన మీకు మీరు సర్దిచెకోవచ్చు కానీ స్థానిక కౌన్సిలర్ కి సమాచారం ఇవ్వకుండా మీరు వార్డులో తిరిగి మీ కౌన్సిలర్ సరిగా పట్టించుకోవడం లేదు లేకపోతే సరిగా పనిచేయడం లేదని విమర్శలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నానని వెల్లాల. లలితమ్మ మండిపడ్డారు. మీరు ఇరువురు కూడా ఒక పార్టీ ప్రతినిధులుగా వార్డులలో పర్యటించడం సరైన పద్ధతి కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. మా వార్డులో నేను మీ దృష్టికి లేదా కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చిన ఒక్క సమస్యను కూడా పరిష్కారం చేయకుండా మా వార్డులో మీరు పర్యటించడం మంచి పద్ధతి కాదని లలితమ్మ దుయ్యబట్టారు. ఇలాగే చేస్తే ఖచ్చితంగా నిరసనలు ఎదుర్కోవలసి వస్తుందని లలితమ్మ హెచ్చరించారు.

# నేడు రాతనకు ఎమ్మెల్యే రాక

**తుగ్గలి, జూలై 23, ప్రభాతవార్త :**



తుగ్గలి మండలం రాతన గ్రామానికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్ వస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు తెలిపారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సఃఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

# మాతా శిశు మరణాల నివారణలో మహిళా ఆరోగ్య కార్యకర్తలది కీలకపాత్ర

**కర్నూలు అర్బన్, జూలై 23, ప్రభాతవార్త :**



క్తల్లూరు మం. బొల్లారం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లొ జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమంను జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు తనిఖీ చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం మరియు మాతా శిశు మరణాల నివారణలో మహిళా ఆరోగ్య కార్యకర్తలది కీలకపాత్ర అని తెలిపారు. మహిళా గర్భం దాల్చిన వెంటనే ఆమెకు పరీక్షలు నిర్వహించి మాతా శిశు సంరక్షణ కార్డు అందజేయాలని తెలిపారు. ఈ కార్డు ఇవ్వడం ద్వారా సంబంధిత గర్భిణితో పాటు ఆమె ప్రసవించే శిశువు ఆరోగ్యం గురించి కూడా సమగ్ర వివరాలు నమోదవుతాయని తెలిపారు. సంచార చికిత్స వాహనము గ్రామాలకు వచ్చినపుడు గ్రామాలలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలు త్వరగా గర్భవతులను గుర్తించి నమోదు చేసి, గర్భిణీ స్రీలను తీసుకు వచ్చి రక్తపోటు, మధుమేహం, రక్తహీనత పరీక్షలు చేయించాలని, హై రిస్క్ గర్భవతిని గుర్తించి రెఫెరల్ ఆసుపత్రులకు తీసుకెళ్లి మెరుగైన చికిత్సలు అందే విధముగా కృషి చేయాలని తెలిపారు. రక్తహీనత మరియు రక్తపోటుతో బాధపడుతున్న గర్భవతులను ముందుగా గుర్తించి సకాలంలో చికిత్సను అందిసే కాన్పులు సురక్షితంగా చేయవచ్చునని తెలిపారు. డాక్టర్. మోతిలాల్ నాయక్, పి హెచ్ ఎన్ నారాయణమ్మ, సామాజిక ఆరోగ్య అధికారి గాయత్రి, క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు మంజుల ఆరోగ్య కార్యకర్త శశికల, ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

# మాతృ మరణాలపై ఎం డి ఎస్ ఆర్ సబ్ కమిటీ మీటింగ్

**కర్నూల్ హాస్పిటల్, జూలై 23, ప్రభాతవార్త :**



జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.పి .శాంతికళ ఆద్వర్యం లో "మాతృ మరణాలపై సమీక్ష సమావేశం" ఎండి ఎస్సార్ సబ్ కమిటీ నిర్వహించడమైనది. ముజఫర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రము పరిధిలో జూన్ 2025 నెలలో సంభవించిన మాతృ మరణము పై సమీక్ష నిర్వ హించినారు. క్షేత్ర స్థాయిలోని సిబ్బంది ఆశా, ఆరోగ్య కార్యకర్త మరియు వైద్యాధికారులు గర్భవతులను తొందరగా గుర్తించి వారికి సరైన సమయంలో సమయానుసార వైద్య సేవలు అందించినట్లయితే తల్లుల మరణాల శాతం తగ్గించవచ్చని కమిటీ నిర్ధారించింది. ఒకవేళ ఆ గర్భవతులను హై రిస్క్ గా గుర్తించినట్లు అయితే ఆశా, ఆరోగ్య కార్యకర్త, పర్యవేక్షులతో ట్రాక్ చేసి సమీప సామాజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆసుపత్రులు, ప్రభుత్వ సర్వ జన వైద్య శాలలో చికిత్స అందించినట్లయితే మాతా శిశు మరణాలను తగ్గించవచ్చని, అంతే కాకుండా హై రిస్క్ గర్భవతిని కాన్పు తేదీకి మూడు రోజులు ముందుగానే ట్యాగ్ చేయబడిన ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ బాబు, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా , డి పీ ఎం ఓ డాక్టర్ ఉమా, గైనకాలజి విభాగం నుండి హెచ్ ఓ డి డాక్టర్ సావిత్రి, డాక్టర్ షబానా బేగం, అనస్తీసియా విభాగం నుండి డాక్టర్ రామశివ నాయక్, జనరల్ మెడిసిన్ విభాగం నుండి డాక్టర్ దివ్యశ్రీ, బ్లడ్ బ్యాంకు నుండి డాక్టర్ రంగస్వామి, డిపిహెచ్ఎన్ఓ అన్నపూర్ణ , యూ పి హెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ జ్యోతి, పిహెచ్ఎన్ మీనాక్షి, ఎం పి హెచ్ ఈ ఓ శ్రీనివాస మూర్తి, సూపర్వైసర్లు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 31 వరకు అంగన్వాడీ దరఖాస్తుల గడువు పొడిగింపు

**నందికొట్కూరు,జూలై 23,ప్రభాతవార్త:**



ఐసిడియస్ ప్రాజెక్టు నందికొట్కూరు పరిధిలోని ఖాళీగా ఉన్న పోష్టులకు దరఖాస్తులు స్వీకరణకు జూలై 31వరకు పోడిగించడం జరిగిందని సిడిపిఓ మంగవల్లి తెలిపారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతు మినీ అంగన్వాడీ కార్యకర్తలు-1 మరియు అంగన్వాడీ ఆయాలు-7 పోష్టులు నియామకం కొరకు 30.06.25న నోటిఫికేషన్ వెలువడింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 31 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలకు సంభధించిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం (కొత్తపల్లి మండలంలోని జనాలగూడెం) పోష్టును రద్దు పరచడమైంది. కావున దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థినీలు ఈ మార్పును గమనించాలని సిడిపిఓ తెలిపారు. ఆలాగే మిడుతూరు మండలం పైపాలెం నందు ఏర్పడిన అంగన్వాడీ ఆయా పోష్టు కొరకు ఓసి (విహెచ్) మహిళ నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైందని కావున అర్హత కలిగిన అభ్యర్థినీలు దరఖాస్తుఉ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. అర్హత కలిగిన వారు దరఖాస్తులు ఈ నెల 31లోగా నేరుగా ఐసిడియస్ కార్యాలయంలో 5గంటల లోపు అందజేయాలని ఆమె తెలిపారు.

# హిస్టరీ గెస్ట్ ఫ్యాకల్టీకి పోష్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**నందికొట్కూరు,జూలై 23,ప్రభాతవార్త:**



నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న హిస్టరీ(చరిత్ర) పోష్టుకు గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతి పదికన దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.రఘురామాచార్యులు తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు చరిత్రలో పి.జి. డిగ్రీ చదివి కనీసం 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని, భోధనా అనుభవం గల వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి కలిగిన వారు సంభధిత పత్రాలను జత చేసిన బయోడేటాను కళాశాల కార్యాలయంలో అందజేయాలని, 28.07.2025న కళాశాలలో జరిగే ఇంటర్వ్యూ హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాటం

**ఆస్పరి, జూలై 23, ప్రభాతవార్త :**



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ.నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా ఉపాధ్యాక్షుడు శ్రీనువాసులు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రవి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో సాత్తానిక ఎస్సీ హాస్టల్ ఆవరణంలో ఎస్ఎఫ్ఐ సమావేశం జరిగింది. నాయకులు మాట్లాడుతు విద్యార్థులు ఆయా పాఠశాలలో ఎదుర్కోంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారించాలి, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఎయిడెడ్ విద్యా సంస్థలు,ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్తానిక సమస్యలపై పోరాటాలకలు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు చరణ్, మంజునాథ్, మహేష్ పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు రాయితీలు

**పాములపాడు రూరల్, జూలై 23, ప్రభాతవార్త:**



ఉద్యానపంటలపై అసక్తిచూపే రైతులకు ప్రభుత్వం రాయితీలు అందజేస్తుందని ఆత్మకూరు ఉద్యానశాఖాధికారిని కె చందన తెలిపారు. బుధవారం మండలంలోని లింగాల చెలిమిల్ల గ్రామాల్లో డ్రాగన్‌ఫ్రుడ్ బెండ, ఉల్లి, నిమ్మ, పంటలను ఆమె పరిశీలించారు. ఉద్యానశాఖ ద్వారా పంటలకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నామని తెలిపారు. ఈఏడాది రైతులకు సబ్సిడి కూద పెరిగిందన్నారు. రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విహెచ్ఏ విజయ్, ఎంపీఈఓ సునీత, రైతులు పాల్గొన్నారు.

# క్షయరహిత సమాజాన్ని నిర్మిద్దాం..!

**పాములపాడు రూరల్, జూలై 23, ప్రభాతవార్త:**



పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో ఎఫ్‌డిపిలో టిబిముక్తిఅభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి మల్లిఖార్జున, టీబి సూపర్‌వైజర్ చెరకు రవికుమార్, గ్రామ ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు క్షయవ్యాధి లక్షణాలు కలిగి ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. గతంలో టీబీ మందులు వాడిన వారికి వారి కుటుంబ సభ్యులకు షుగర్, మద్యపానం, 60 సంవత్సరాలుపైబడిన వారి ఇంటికి వెళ్లి లక్షణాలు ఉన్నవారికి నమూనాలు సేకరించి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షల అనంతరం టీబీ నిర్ధారణ అయిన వ్యక్తులకు మందులతో పాటు నెలకు రూ.1000లు బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. ఈకార్య క్రమంలో ఎంఎల్‌హెచ్‌పి భారతి, హెల్త్ అసిస్టెంట్ రవణమ్ములు పాల్గొన్నారు.

# శ్రీసాక్షిగణపతి స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై23, ప్రభాతవార్త :**



లోక కల్యాణం కోసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతి స్వామివారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుదువారం, సంకటహరచవితి రోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉదయం సాక్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోధకాలతోనూ, శుద్ధ జలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైధిక సంప్రదాయలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ది. అందుకే ఈస్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈస్వామి ఒకచేతిలో కలం, మరోకచేతిలో పుస్తాకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# హలో విద్యార్థి ఛలో విజయవాడ

**- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25 ధర్నాచౌక్‌లో మహాధర్నా..**

**కర్నూలు విద్య, జూలై 23, ప్రభాతవార్త ః** రాష్ట్రవ్యాప్తంగా కేజి నుంచి పీజీ వరకు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని జూలై 25న విజయవాడలో ధర్నాచౌక్ వద్ద జరగబోయే మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎండి రఫీ తెలిపారు. కర్నూలు నగరంలో స్థానిక పీఓడబ్ల్యు అఫీసు నందు వాల్ పోస్టర్లు అవిస్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినా విద్యారంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పాఠశాలల విలీన ప్రక్రియ వల్ల వేలాది పాఠశాలలు మూతపడుతున్నాయన్నారు. విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టాలన్నారు. జీవో నం.77 వల్ల పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు కేజీ నుంచి పీజీ వరకు విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. తల్లికి వందనం ప్రతిఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్‌చార్జీలు పెరగడం వంటి సమస్యలు పరిష్కారానికి జూలై 25న విజయవాడలోనిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు కె సోమశేఖర్, షాహిద్, జిల్లా నాయకులు నవీన్‌కుమార్, మర్రిస్వామి, అనిల్, సురేంద్ర, వినోద్ పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో రాష్ట్రాభివృద్ధి

**తుగ్గలి, జూలై 23, ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వంలో సి.ఎం.చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు చూస్తోందని టిడిపి కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,రాష్ట్ర నాయకులు బత్తిన వెంకట్రాముడు పార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామంలోని టిడిపి నాయకులు తిమ్మయ్యచౌదరి, లింగమయ్య, బలరాముడు, బోలామల్లికార్జున, రంగస్వామిలతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించారు. సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిఇలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, రానున్న నాలుగేళ్ళలో మరిన్ని సంక్షేమ అభివృద్ధి పనులు చేసి ప్రజలు మెచ్చేలా పాలన అంధిస్తామని తెలిపారు.మిద్దె వెంకటేశ్వర్లు, బీసి వెంకటస్వామి, చంద్రన్న, మిద్దె రవి, పక్కీరప్ప, మదీష్, సతీష్, వెంకటేష్, బోయ రవి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పగిడ్యాలలో యూరియా కోసం రైతులు ఎదురు చూపులు..!

**: సొసైటీ పట్ల పక్షపాతం విడనాడి ఎరువులు అందజేయాలి :జిల్లా అధికారులు స్పందించి యూరియా కొరత తీర్చాలి**

**పగిడ్యాల, జూలై 23, ప్రభాతవార్త :**



పగిడ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సంఘం వద్ద యూరియా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. రైతులు పాసుపుస్తకం, ఆథార్ కార్డులుక్యూలో బెట్టి తమవంతు ఎప్పుడు వస్తోందో యూరిగా దొరుకుతుందో లేదో అనీ పడిగాపులు గాస్తున్నారు. వర్షం కోసం ఎదురు చూసిన రైతులు ఎరువులగురించి ఎక్కువగా ఆలోచించకుండా విరివిగా దోరుకుతాయనీ అనుకున్నారు. దీనికితోడు ఒకేసారి వర్షం పడటంతో రైతులు ఎరువులపై దృష్టిసారించారు. బయట ఎరువుల షాపులలో యూరియాతోపాటు డిఏపి మందు తీసకుంటేతప్పా యూరియా ఇవ్వమనీ చెప్పడంతో రైతులకు దిక్కుతోచక పగిడ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పై అధారపడుతున్నారు. దీంతో యూరియా కోసం తండోపతండాలుగా తరలివచ్చిన రైతులు యూరియా కోసం ఎదురు చూస్తున్నారు. రైతులకు అందరికి యూరిగా అందజేసేందుకు ఎకరాకు ఒక యూరియా సంచి ప్రకారం అందజేస్తానమీ పాసు పుస్తకం, ఆథార్ కార్డు తీసుకొని రావాలనీ చెప్పారు. దీంతో రైతులు ఒక్కసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్దకు వచ్చారు.అయితే పగిడ్యాలకు మొదట 12టన్నులు మాత్రమే యూరియా వచ్చిందనీ సిబ్బంది తెలిపారు. అయితే యూరియా పంపిణీ చేయడంలో కూడాను రాజకీయ పలుకుబడి ఉన్నవారికి మాత్రం యూరియా అందుతుందనీ, సన్నచిన్న రైతులకు యూరియా ఆశించినంతగా అందడంలేదనీ పలువురు రైతులు తెలిపారు. సోసైటీలకు కూడాను రాజకీయ పలుకుబడితో ఆశించినంతగా యూరియా లారీల కొద్ది వస్తుందనీ, పగిడ్యాల వ్యవసాయ సహకార పరపతి సంఘానికి మాత్రం మిగతా సొసైటీలలో రైతులకు యూరియా అందినట్లుగా అందడం లేదనీ రైతులు పేర్కొంటున్నారు. నందికొట్కూరు, బ్రాహ్మణకొట్కూరు, సొసైటీలకు 45లారీల యూరియా డిఏపి, మొదలగు ఎరువులు, అందుబాట్లో ఉండగా 80 బన్నూరు సొసైటీకి 18 లారీలు, మిడుతూరు సొసైటీకి 23 లారీలు పగిడ్యాల సొసైటీకి మాత్రం 8లారీల యూరియా నానో యూరిగా కొన్ని బాక్స్‌లు మాత్రమే వచ్చినట్లు తెలిసింది. రైతుల సంక్షేమం దృష్టిలోవుంచుకుని సొసైటీలకు యూరియాతోపాటు మిగతా ఎరువులు సమానంగా అందజేయాలి కానీ సొసైటీలకు కూడాను ఎరువులను అందజేయడంలో పక్షపాతం చూపడం సమంజసంకాదనీ, పగిడ్యాల సొసైటీపట్ల చిన్నచూపు విడనాడి అన్నీ సొసైటీలకు అందజేస్తున్నట్లుగా సమానంగా రైతులకు ఎరువులు ముఖ్యంగా యూరిగా అందజేయాలనీ రైతులు కోరుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరతను తీర్చలనీ రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**- తహశీల్దార్ మల్లిఖార్జునరావు**

**రుద్రవరం, జూలై 23,ప్రభాతవార్తః**



పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని తహశీల్దార్ మల్లిఖార్జురావు తెలిపారు. మండల కేంద్రంలోని 1వ సచివాలయంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం నిర్వహించామని తహశీల్దార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 సర్వేకార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమం చేపడుతుందన్నారు. ఫీల్డ్ సర్వే ద్వారా అధికారుల ఎంపిక ప్రక్రియ అధారంగా గ్రామంలో 193 బంగారు కటుంబాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 32 మార్గదర్శక కుటుంబాలను కూడ ఎంపిక చేశామని తహశీల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ బైరి విజయలక్ష్మీ, ఎంపీడిఓ భాగ్యలక్ష్మి, తేదేపా నాయకులు పోలా గురుమూర్తి, అల్లడి చంద్రశేఖర్ యాదవ్, కొమ్ములపాటి రాజారావు, పంచాయితీ కార్యదర్శులు మల్లిఖార్జునరెడ్డి, గోపాల్, విఆర్వోలు సంజీవరెడ్డి, నాగ నరసింహా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 65ఏళ్లు దాటిని కార్డుదారులకు ఇంటి వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులు అందించాలి

**ఆత్మకూరు, జూలై23, ప్రభాతవార్త :**



65 సంవత్సరాలు పూర్తయిన రేషన్ కార్డుదారులకు వారి ఇంటి వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులు అందించాలని తహశీల్దార్ రత్నరాధిక అన్నారు. బుదవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో డీలరుల సమావేశం నిర్వహించడం జరిగింది. డీలర్లకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూలై 26వతేది నుంచి 31వతేది వరకు 65 సంవత్సరాలు పూర్తయిన వారికి ఇంటి దగ్గరకు వెళ్లి పంపిణి చేయాలన్నారు. ఆగష్టు 1వతేది నుండి మండలంలోని కార్డుదారులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా రేషన్ సరుకులు పంపిణి చేసి, పంపిణి శాతం పెంచాలన్నారు. 2084 సభ్యులు ఈకేవైసి, థంబ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని త్వరితగతిన కార్డుదారులు ఈకేవైసి పూర్తి చేసుకోవాలన్నారు.ఆత్మకూరు డీలరుల అసోసియేషన్ అధ్యక్షులు శివప్రసాద్‌రావు, గ్రామాల డీలరుల ఎస్తేరయ్య, వెంకటేశ్వర్లు, సుధాకర్, శేషు, విఆర్ఓలు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో క్యాష్ డిపాజిట్ మిషన్ ఏర్పాటు చేయండి

**గోనెగండ్ల, జూలై 23, ప్రభాతవార్త :**



గోనెగండ్లలోని స్థానిక స్టేట్‌బ్యాంక్‌లో క్యాష్ డిపాజిట్ మిషన్ ఏర్పాటు చేయాలని బీజేపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గద్వాల రవినాయుడు బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక స్టేట్ బ్యాంకులో ప్రజలు, వ్యాపారులు, చిన్న ఉద్యోగులు గంటల తరబడి నిలోచిని తమ డబ్బును డిపాజిట్ చేయవలసి వస్తుందని అన్నారు.అని బ్యాంకులలో డబ్బులు డిపాజిట్ మిషన్లు ఉన్నాయి. గోనెగండ్ల బ్యాంకుకు కూడా డిపాజిట్ మిసన్‌ను ఏర్నాటు చేయాలని కోరారు.బ్యాంకు మేనేజర్ స్పందించి బ్యాంకులో ఏటీఎం మిషన్‌ను,డబ్బులు డిపాజిట్ మిషన్‌ను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంజిత్‌కుమార్, సాధిక్‌బాషా, పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య, వసతి అందించండి

**: రెసిడెన్షియల్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**కర్నూలు, జూలై 23, ప్రభాతవార్త :** వసతిగృహాల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలను అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరు లో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు.. పిల్లలు పడుకోవడానికి అదనంగా రెండు గదులు ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేట్స్ తయారుచేసి పంపించాలని సిద్ధం చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి ని ఆదేశించారు. కళాశాలలో కొన్ని గదుల్లో పైకప్పు పాడయినందువల్ల వాటితో పాటు, అవసరమైన ఇతర మరమ్మతులకు ఎస్టిమేట్స్ పంపించాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ ను ఆదేశించారు..వీటిని మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. టాయిలెట్ లను పరిశీలిస్తూ, మరింత మెరుగ్గా టాయిలెట్లను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు.. ఆర్ఓ మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేయించాలని కో ఆర్డినేటర్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ ఆర్వో ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. విద్యార్థులకు గణితం లెక్చరర్ బోధిస్తున్న తరగతి గదిలో విద్యార్థులతో పాటు కలెక్టర్ వెనుక కూర్చుని గణితం పాఠాన్ని విన్నారు...ఈ సందర్భంగా విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ అధ్యాపకులకు సూచించారు..అలాగే మెనూ ప్రకారం రుచికరమైన మంచి భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఐఐటీ నీట్ అకాడమీ ఇంచార్జి ఉమామహేశ్వరప్ప, ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎఫ్ ఎక్స్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల్ని మోసం చేయడంలో.. చంద్రబాబు మహాదిట్ట

**- మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**



**కరూ ్నలు విద్య, జూలై 23, ప్రభాతవార్తః** అడబిడ్డల్ని మోసం చేయడంలో తనను మించిన వారు లేరని చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు.కర్నూలు స్వగృహంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ అడబిడ్డ నిధి కింద మహిళలందరికి ప్రతినెల రూ.1500ల చొప్పున ప్రతి సంవత ్సరం రూ.18000 ఇస్తామని ఇంటింటా బాండ్లు పంపిణి చేసి తిరా గద్దెనెక్కాక చంద్రబాబు నాయుడు కూటమి నేతలు మాటతప్పారని ప్రభుత్వ మోసం కారణంగా అడబిడ్డ నిధి కింద రాష్ట్రంలో గడిచిన 13 నెలల్లో ఏకంగా 35,100 కోట్ల రూపాయలు అడబిడ్డలు కోల్పోయారని అడబిడ్డలను మోసం చేయడంలో తనను మించిన వారు లేరని మరోసారి చాటుకున్నారు. మంత్రి అచ్చం నాయుడు అడబిడ్డలకు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయడం అంటే ఆంధ్రరాష్ట్రాన్ని అమ్మాలన్నారు. గతంలో డ్వాక్రా రుణాలు మాఫీచేస్తామని మహిళలకు ఒక్కరూపాయ కూడ చెల్ ్లంచకుండా మోసం చేశారు. ఎన్నికల నాటికి రాష్ట్రంలో 2,10,58,615 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అంటే వీరంతా 18 ఏళ్లు దాటినవారే వారికి ఏడాదికి రూ.18000 చొప్పున 13 నెలల కాలంలో మొత ్తం 35,100కోట్లు మోసం చేశారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కరోనా కష్టకాలంలో కూడ జగనన్న ఇచ్చిన మాట తప్పకుండా వైఎస్సార్ ఆసరా పథకం కింద 78,94,169 మంది మహిళలకు రూ.25,570 వేల కోట్ల లబ్ది చేకూర్చామని తెలిపారు. వైఎస్సార్ చేయూత ద్వారా మహిళలకు 26,98,931 మంది మహిళలకు రూ.19,189 కోట్ల లబ్ది చేకూర్చారని తెలిపారు. జగనన్న ఎప్పుడు మహిళల సంక్షేమం గురించి ఆలోచించేవారని పేర్కొన్నారు. తోడు నిలబడిన జగనన్న మళ్లీ రావాలని మహిళలందరు కోరుకుంటున్నారని తెలిపారు.

## తెలుగు తల్లి ఉద్యావసనం పరిశుబ్రంగా ఉంచండి



**నంద్యాల, జూలై 23,ప్రభాతవార్తప్రతినిధి**
నగరములోని కెయస్‌యం మున్సిపల్ ఉన్నత పాఠశాలకుమెరుగైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు రాజకుమారి తెలిపారు.స్థానిక కాదర్బాద్ నరశింగవావ్ మెమోరియలన పురపాలక ఉన్నత పాఠశాల తెలుగు తల్లి ఉద్యానవనాన్ని అదికారులతో కలిసి కలెక్టరు అకస్మికంగా సందర్శించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ పాఠశాల అబివృద్ధిలో బాగంగా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడము జరుగుతోందన్నారు. అందులో బాగంగా పాఠశాల డ్రైనేజి వసతి కల్పించడయు ప్రహారీగోడను ఎత్తు పెంచాలని పురుషులకు మహిళలకు వ్యక్తిగత టాయిలెట్ అర్ఓ ప్లాంటు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడము జరుగుతుందన్నారు. అదే విదముగా పాఠశాల అవరణంలో పేరుకుపోయిన మట్టి దిబ్బలను నెఠలరోజులలోపు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాలప్రదాన ఉపాధ్యాయుడు మున్సిపల్ కమీషనరు ను కలెక్టరు అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశుబ్రతకు పద్దె పీఠవేస్తూ స్వర్ణాంద్రా స్వచ్ఛ అంద్రా కార్యక్రమాలు నిర్వహించడము జరుగుతుందని సదరు కార్యక్రమాన్ని వచ్చే నెల ఈ పాఠశాలలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలనిపాఠశాలసిబ్బందిని కలెక్టరు అదేశించారు. అనంతరము తెలుగు తల్లి ఉద్యావనం వాకింగ్ ట్రాక్‌లో కలెక్టరు కలియ తిరిగి పారిశుద్యం అంశాలను పరిశీలిం చారు. ఉద్యావనము లోపల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిదముగా చిన్నారులకు జిమ్ ఏర్పాటు అట పరికరాలు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడముతో పాటు ఉద్యావనంలో నీటి నిల్వలు ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యావనానికి వచ్చే సందరద్శకులకు సరిపడా బెంచీలు టాయిలెట్‌లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనరును కలెక్టరు అదేవించారు.

## వైయస్‌నగరులో టిడిపి నాయకుడిని హత్యయత్నము



**నంద్యాల,జూలై 23,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లా వైయస్‌నగరులో టిడిపి నాయకుడిపై వంట మాస్టరు రమణ మరికొంత మంది కలిసి హత్యయత్నము చేసిన సంఘటన బుదవారము చోటు చేసుకుంది.బాదితుని తండ్రి, బాదితుడి వివరా మేరకు నంద్యాల పట్టణంలో నివాస ముంటున్న తెలుగు దేశం నాయకుడి రమణ మరో 14 మంది కలిసి వచ్చిన కట్టెలతో దాడి చేయడము జరిగిందని బాదితుడు చెప్పారు. అలాగే ఇంట్లో ఉన్న ఫర్నీచరును ద్వంసము చేయడముతో పాటు బంగారు నగలు కూడా ఎత్తుకెల్లారని చెప్పాడు ప్రస్తుతము బాదితుడు ప్రభుత్వం అసుపత్రిల్లో చికిత్స పొందతున్నాడు కేవలము రాజీయంగా తనను ఎదురొక్కలేక ఈ దాడి చేశారని బాదిదుతు అతని తల్లిదండ్రు వాపోయారు.

## కూటమీ సుపరిపాలన తొలి అడుగుకు విశేష స్పందన

**: శ్రీశైలంలో ఇంటింటి ప్రచారంలో ఏమ్మెల్యే బుడ్డా**

**శ్రీశైలంప్రాజెక్టు, జులై23, ప్రభాతవార్త :** కూటమీ సుపరిపాలన తొలి అడుగుకు శ్రీశైలంలో విశేష స్పందన లబించింది.బుదువారంనాడు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి ఏడాది లి అడుగు కార్యక్రమంను ఇంటింటికి కలియ తిరుగుతూ శ్రీశైలంలొ ప్రజలకు వివరించారు.ముందుగా ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డికి కూటమీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు.స్థానిక ఎస్.సి కాలనీలో 9వ నెంబర్ బూత్ నుండి ప్రచారంను ప్రారంబించారు.కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన మాటను నిలుబెట్టుకొని సంక్షేమం,అబివృద్ది రెండు కళ్లులాగా పనిచేస్తు ముందుకుపోవడ ం జరుగుతుందని ఏమే మ్మెల్యే ప్రజలకు వివరించారు.ఈప్రభుత్వం ప్రజలకు అన్నివేళల్లో అండగా ఉంటుందని వివరించారు.ప్రజా ప్రభుత్వంను మీరందరు అశీర్వాదించారని మరిన్ని మంచి కార్యక్రమాలు చేయడానికి ప్రజల తోడు అవసరం ఉందని తెలిపారు.మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిస్కార దిశగా మీకు తోడుగా ఉంటు పనిచేస్తాని అన్నారు.ఈ కార్యక్రమంలో తేదేపా మండల ఇన్‌చార్జ్ వై.యుగందర్‌రెడ్డి,ఆధ్యక్షులు



# టీడీపీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**గోనెగండ్ల, జూలై, 23, ప్రభాతవార్త**
టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతకు ముందు గ్రామాలలో రూ.18లక్షలతో నిర్మించిన ఉర్దూ పాఠశాల భవనంను ఎమ్మెల్యే బీవీ ప్రారంభించారు.అలాగే పలు కాలనీలో రూ.35లక్షలతో సీసీరోడ్డు,డ్రైనేజి పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి టీడీపీ చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు.ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాయలసీమ లోని ఏ ప్రాజెక్టుకు కూడా నిధులు కేటాయించాలేదని ప్రస్తుతం సీఎం చంద్రబాబు ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తు వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.గ్రామాలో సైతం తాగునీటి కోసం నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు.ఎంవీఎస్ స్కీం కింద రూ.19.5కోట్లుతో 14గ్రామాలకు తాగునీటి పథకంను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికివందనం కింద రూ.13వేలు అందించామని,ఆర్‌టీసీ ద్వార మహిళలకు ఉచిత బస్సు ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి.ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు.ఏడాది కాలంలో గోనెగండ్లలోని మండలంలోని పలు గ్రామాలలో రూ.4.65కోట్లతో సీసీరోడ్డు,డ్రైనేజి ఏర్పాటు చేశారని తెలిపారు.ఆర్‌డీఎస్ కెనాల్ ద్వార మన ప్రాంతంలో 40వేల ఎకరాలకు నీరు అందిస్తుందని క్యాబినెట్‌లో సీఎం ఆర్‌డీఎస్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య,గోనెగండ్ల,హెచ్ కైరవాడి సహకార సంఘాల అధ్యక్షులు తిమ్మారెడ్డి, ఎన్వీ రామాంజినేయులు,నూరఅహ్మద్,రహంతుల్లా, కాంట్రాక్టర్ షేక్షావలి,రాజేష్,అబుబాకర్,ఐరన్‌బండ మాబాషా,రాంపురం రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే



**నందికొట్కూరు,జూలై 23,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అంధిస్తున్న ఘనత మాదేనని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం పట్టణంలోని 28వ వార్డులో మాజీ కౌన్సిలర్లు పాణ్యం వేణుగోపాల్, సుమలత ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి తమ ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో ఇప్పటికే తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలెండర్, పెంచిన పించన్లు అమలు చేయడం జరిగిందని, ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు అవుతందని, త్వరలో నిరుద్యోగ భృతి, వంటి పథకాలు దశల వారిగా అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, వీటిని చూచి ఓర్వలేని వైకాపా నాయకులు ప్రభుత్వంపై బురదజల్లేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు అనంతరం పట్టణానికి చెందిన మొల్ల ఆయూన్ రూ.35వేలు, పుల్లూరు రాధ రూ.17 వేలు,సంపంగి శ్రీనివాసులు రూ.38 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, సహకార సొసైటి చైర్మన్ ముర్తుజావలి, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు జమీల్, బ్రహ్మయ్యచారి, దేశెట్టి శ్రీనువాసులు, నిమ్మకాయలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం..

**: వేస్టేజ్ నిర్వహణకు నూతన విధానం**
**: తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి ఇవ్వాలి**
**: పశువులను రహదారులపైకి వదిలితే చర్యలు..**
**: 24/7సేవలు అందించేందుకు ప్రత్యేక బృందం**



**కర్నూలు, జూలై 23, ప్రభాతవార్త :** బుధవారం కర్నూలు నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం కీలకమని, నగరాన్ని ఆదర్శంగా నిలిపేం దుకు ప్రతి పౌరుడు తమ సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన నగరపాలక కార్యాలయం లోని విలేకరుల సమావేశం నిర్వహించారు.మెరుగైన పారిశుద్యానికి ప్రజల సహకారం కీలకంమెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు నగర ప్రజలు సహకరించి, ఇకపై తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి కార్పొరేషన్ సిబ్బందికి అందించాలని కమిషనర్ కోరారు. బహిరంగ ప్రదేశాల్లో, డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయొద్దని సూచించారు. సాలిడ్ వేస్టేజ్ మేనేజ్మెంట్‌ను సమర్ధవంతంగా అమలు నిర్వహించగలిగితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రొత్సాహం లభిస్తుందన్నారు. తమ సిబ్బంది ఎంతలా కష్టపడుతున్నప్పటికి, ఆశించిన స్థాయిలో ప్రజల సహకారం లేకపోవడంతో కార్మికుల కష్టం వృథా అవుతుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సంపూర్ణ సహకారం అందిస్తే మార్పు సుస్పష్టంగా కనబడుతుందన్నారు.సి డి వేస్టేజ్ నిర్వహణకు నూతన విధానంభవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం తీసుకొస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. ఆగస్టు 1 నుండి ప్రత్యేక నెంబర్ పెట్టి, వాటి ద్వారా నగర పరిధిలో సి డి వేస్టేజ్ సేకరించి, జొహరపురం డంపింగ్ యార్డ్ వద్దనున్న సి డి వేస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్లకు తరలిస్తామని చెప్పారు. తద్వారా రీసైక్లింగ్ ప్రక్రియ చేపట్టి పునర్వినియోగానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ట్రాక్టర్‌కు రూ.500, టిప్పర్‌కు రూ.1000 చొప్పున రవాణా రుసుము మాత్రమే ప్రజలు చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఫలితంగా నగరంలో నిర్మాణపు వ్యర్థాలను లేకుండా చూడవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.పశువులను రహదారులపై వదిలితే చర్యలునగర రహదారులపై పశువులను ఇకపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.
వీధి శునకాల బెడద నివారణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను రోజువారీ సామర్థ్య సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలకు 24/7 కార్పొరేషన్ సేవలునగర ప్రజలకు 24 గంటలపాటు సేవలు అందించేందుకు సిబ్బందితో ప్రత్యేక బృందం, ఒక టోల్ ఫ్రీను త్వరలో ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో వీధి వ్యాపారుల కోసం జోన్లను ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఇకపై వీధి వ్యాపారులు ఎక్కడబడితే అక్కడ వ్యాపారం చేసుకోకుండా, ఆమోదయోగ్యం ఉన్న ప్రదేశాల్లో వ్యాపారం చేసుకునేందుకు వీలు కల్పిస్తామన్నారు. ఎవరీ జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడు తున్నామని, వీధి వ్యాపారులంతా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి కోరారు.సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందించాల్సిందే.. కార్పొరేషన్, సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవలు అందించాల్సి నని, అందులో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో స్థాయిలో ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, సమన్వయంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాల న్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు పాల్గొన్నారు.

# సంకిరేణిపల్లెలో గుండెపోటుతో ఆర్‌టిసి డ్రైవర్ సాలన్న మృతి

**- సాలన్న మృతికి సంతాపం తెలిపిన ఎంఎల్‌ఏ జయసూర్య**



**పగిడ్యాల, జూలై 23, ప్రభాతవార్త :** నందికొట్కూరు ఆర్‌టిసి డిపోలో పనిచేస్తున్న పగిడ్యాల మండలం సంకిరేణిపల్లెకు చెందిన మచ్చ సాలన్న (56) బుధవారం తెల్లవారుఝామున గుండెపోటుతో మృతి చెందారు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. నందికొటూ ్కరు ఆర్‌టసి డిపోనుండి మంగళవారం ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్‌కు డూటీకి వెళ్లి వచ్చిన సాలన్న రాత్రి 10గంటల మచ్చ సాలన్న తిరిగి స్వగ్రామమైన సంకిరేణిపల్లెకు చేరుకున్నారు.అన్నం భోజనం చేసి ఇంటి ఆరు బయట మంచంపై పడుకున్నారు. గుండెపోటురావడంతో మంచంపై దొర్లాడుతుండగా గొరక శబ్దంరావడంతో ఆయన కుమారుడు గమనించి బయటకు వచ్చిచూసేలోపు స్పృహకోల్పోయాడు. హుటాహుటీన చికిత్సనిమిత్తం వాహనంలో నందికొట్కూరు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించిన మృతి చెందినట్లు నిర్ధారించారు. 1.45గంటలకు గుండెపోటుతో మృతి చెందిన సమాచారం తెలియడంతో భార్య జయమ్మ,కుమారులు రవి, భరత్, కూతుళ్లు కుమారి, సరస్వతి బందుమిత్రులు కన్నీరుమున్నీరయ్యారు. సాలన్న మృతితో ఎస్‌సికాలనీలో విషాదచాయలు అలుము కున్నాయి. ఆర్‌టిసి డ్రైవర్ మచ్చ సాలన్న మృతి చెందినట్లు సాచారం బుధవారం తెలియడంతో ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య సాలన్న భౌతికకాయాన్ని సందర్శించి నివాళ్ళుఅర్పించారు. సాలన్న మృతికి సంతాపంతోపాటు కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. ఆర్‌టిసి డిపో అసిస్టెంట్ మేనేజరు డి.షపి,కంట్రోలర్ ఎఎస్‌వాసులు, జి.వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు కెవి.గౌడు, ఈఎల్ గౌడు, వైడియర్ స్వామి తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా



**శ్రీశైలంప్రాజెక్టు, జులై23, ప్రభాతవార్త :** శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను బుదువారంనాడు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి శ్రీశైలం మల్లన్న దర్శనార్ధమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజాగోపురం వద్ద శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు.అనంతరం ఆలయప్రవేశం చేసి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములను అందజేసారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.ఏమ్మెల్యే వెంట శ్రీశైలం మండలం టిడిపి ఇన్‌చార్జ్ వై.యుగంధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణరధారూఢులైన శ్రీస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై23,ప్రబాతవార్త**
ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరినంచుకోని బుదువారంనాడు స్వర్ణరధారూఢూలైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజదా కాలు నిర్వహించడం జరిగింది. ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువ జామున ముందుగా శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం,విశేష



పూజలు నిర్వహించబడ్డాయి.ఈ స్వర్ణరథోత్స వంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యలతో విలసిల్లాలని, అతివృష్టి,అనావృష్టి నివారించబడాలని,ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని,దేశంలో అగ్నిప్రమా దాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ ఆర్చకులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంక ల్పాన్ని పఠించారు.తరువాత రధారూఢూలైన శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించ బడ్డాయి.స ంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమంలో కోలాటం,డోలు వాయిధ్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.ఈ పూజాది కాలలో ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు, అధికారులు, అర్చకస్వా ములు, వేదపండితులు, తదితర సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని 4వ సచివాలయ అధికారులు




**పత్తికొండ,జూలై 23,ప్రభాతవార్త:** పట్టణంలోని 4వ సచివాలయ అధికారులు సమయపాలన పాటించక పోవడంతో వివిధ పనులపై వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సచివాలయంలో ప్రజలకు సేవలు అంధించేందుకు వీఆర్వో,హెల్ డిపార్ట్‌మంట్ అందుబాటులో ఉండాలని కానీ వారు ఫీల్డ్ పేరుతో సచివాలయం వైపు కన్నెత్తి కూడా చూడడంలేదనే స్తానికులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు సేవలు అంధించడంలో అధికారులు ఏశాఖలో పనిచేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది దాటిన ఇంకా సచివాలయాలలో ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలపై దృష్టిసారించక పోవడంతో సిబ్బంది తమ ఇష్టానుసారం ఎప్పుడు పడితే అప్పుడు తూతూ మంత్రం లాగా వచ్చిపోతున్నారని స్తానికులు వాపోతున్నారు 11 గంటలకు డిప్యూటి ఎంపిడివో నాలుగవ సచివాలయానికి వచ్చి తనిఖీలు చేశారు. ఆసమయంలో అధికారులు ఎక్కడికి పోయారో అర్థం కాని పరిస్థితిలో సచివాలయం ఉందని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన సంభంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.